జయ జయహే తెలంగాణ ! జననీ జయకేతనం !!
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
TELANGANA RISING 2047

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం 2 జూన్ 2025 ‖ సంపుటి: 9 ‖ సంచిక: 155 ‖ పేజీలు:12 ‖ వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జయ జయహే తెలంగాణ ! జననీ జయకేతనం !!
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
TELANGANA RISING 2047


## జయ జయహే తెలంగాణ! జననీ జయకేతనం!!







## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ

శుభాకాంక్షలు

మరుగున పడ్డ **తెలంగాణ**
**ఆకాంక్షలకు తిరిగి ప్రాణం పోస్తూ...**
రాష్ట్ర భవిష్యత్తును పునర్నిర్మిస్తూ....

**కవుల సేవలకు గౌరవం**

**తెలంగాణ కవులకు రూ.కోటి నగదు పురస్కార ప్రదానం**

| జూన్ 02, 2025, ఉ.09:00 గం||
| **వేదిక:** పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్

అందరూ ఆహ్వానితులే..

రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం | మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ | 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు | రూ.21,666 కోట్ల రైతు రుణమాఫీ | బీసీలకు 42% రిజర్వేషన్లు | భూభారతి చట్టం
సన్నాలకు ₹500 బోనస్ | పంట నష్ట పరిహారం | రైతు భరోసా | ఇందిరమ్మ ఆత్మీయ భరోసా | ఇందిరా మహిళా శక్తి | యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్
200 యూనిట్ల ఉచిత కరెంటు | కులగణన | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం | ₹500కే గ్యాస్ సిలిండర్ | ₹10 లక్షల ఉచిత వైద్యం | ఏడాదిలో 59,000 ప్రభుత్వ ఉద్యోగాలు
రీజినల్ రింగ్ రోడ్ | వరంగల్ ఎయిర్ పోర్ట్ | మెట్రో ఫేజ్-2 | చెరువుల రక్షణకు హైడ్రా | ₹3 లక్షల కోట్ల పెట్టుబడులు | భారత్ ఫ్యూచర్ సిటీ | కొత్త రేషన్ కార్డులు | యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ | యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ | TS నుండి TG | రైతు నేస్తం | జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం | తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

TELANGANA RISING 2047

జారీ చేసిన వారు : స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

**ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం...**

# కొలువుదీరిన మున్నూరు కాపు రాష్ట్ర మహాసభ



- అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం
- రాష్ట్ర అధ్యక్షుడిగా మూడోసారి పిల్లి శ్రీనివాస్ రావు
- నూతన కార్గవర్గ సభ్యులుగా 29 మంది
- నామినేటేడ్ సభ్యులుగా మరో 22 మంది
- కోర్టు కేసులు ఉన్న ఏ ఇళ్లు, సంఘాలు బాగుపడవు: తెలంగాణ హైకోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుముల జగన్
- పిల్లి శ్రీనివాస్ రావు డైనమిక్ లీడర్ : ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకట్‌రావు





## ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

చెలిమిలి మహేష్ కుమార్, దండు నరేందర్, ఉప్పరి రమేష్ కుమార్, గండు సతీష్ కుమార్, తోట శంకర్, కావేటి అజయ్ కుమార్, గంధం నర్సింగ్ రావు, మున్నూరు గోవర్ధన్, లోగిశెట్టి పద్మనాభం, గండు వినయ్ కుమార్, గుండం రమేష్ కుమార్, చిరిగె శ్రీనివాస్, మామిళ్ల అశోక్, ఆకుల యాదయ్య, బండారు రంగ జ్యోతిలక్ష్మి, చామకూర సుజాత, నందిగామ అన్నపూర్ణ, గగడం రచన, గగడం సుజన, మించు నర్సింగ్ రావు, సక్కూరు ఉదయ్ చందర్ రావు, తాటికుంట దయానంద్, అల్లాడి సాయి ప్రసాద్, ఏనుగుల హరీష్, గంగు రమేష్, గర్దాసు అంజయ్య, బైరిశెట్టి శశిధర్ రావు, ఆకుల రాజేందర్, సప్పిడి వెంకటేష్ తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు మహసభ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా ప్రకటించ్నారు.

## నామినేటెడ్ కార్యవర్గ సభ్యులు

చేపూరి వేంకటేశ్వర రావు, పప్పుల రవీందర్, అమరం శ్యాం కుమార్, కటికం మహేష్ కుమార్, సీర్నపల్లి మధుసూధన్, కాసాల నర్సింగ్ రావు, దువ్వ చంద్ర కాంత్, ఆకుల రాకేష్, కొమ్ము దామోదర్, బైరిశెట్టి మహేందర్ రావు, సంఘసాని సురేష్, పత్తి అనిల్ కుమార్, బర్మ శ్రీకాంత్, పిల్లి ఆనంద్ కుమార్, సాధనేని మధుకర్, కె.వి.కృష్ణారావు, బండారి శ్రీధర్, నర్ర రామారావు, పసునూరి వెంకటేష్, పోశెట్టి సాయి సంతోష్ భరత్, (స్పెషల్ ఇన్వైటి), మైలారం అశోక్ (స్పెషల్ ఇన్వైటి), నాయికోటి చంద్రశేఖర్(స్పెషల్ ఇన్వైటి)లను నామినేటెడ్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.

**హైదరాబాద్, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహసభ ఎట్టకేలకు అత్యంత అట్టహసంగా కొలువుదీరింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికలు, ఎకగ్రీవంగా ముగిసిన విషయం తెలిసిందే. మున్నూరు కాపు మహసభ రాష్ట్ర అధ్యక్షుడిగా పిల్లి శ్రీనివాస్ రావు ముచ్చటగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన హ్రాటిక్ సాధించారు. ఆయనతో పాటు ఎకగ్రీవంగా 29 మంది కార్యవర్గం, నామినేటెడ్ చేయబడ్డ మరో 22 మంది కార్యవర్గ సభ్యులు పిల్లి శ్రీనివాస్‌తో కలిసి కాచిగూడ మున్నూరుకాపు మ్యాడం అంజయ్య భవన్‌లో ఆదివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ బార్ అసోసియేషన్, గవర్నమెంట్ ప్లీడర్ ఫర్ ఎక్సైజ్ ప్రోహిబిషన్ ఎట్ తెలంగాణ అధ్యక్షుడు అనుముల జగన్, విశిష్ట అతిథిగా మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్ వెంకట్ రావులు హజరయ్యారు.

### కేసులున్న ఇళ్లు, కోర్టు మెట్లేక్కిన సంఘాలు చరిత్రలో బాగుపడవు : జగన్

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... కోర్టు కేసులున్న ఇళ్లులు, పొట్లాటలు, గొడవపడి కోర్టు మెట్లేక్కిన సంఘాలు ఏవి కూడా చరిత్రలో బాగుపడవని అభిప్రాయపడ్డారు. కోట్లాటలు లేకుండా రాజీమార్గాన్ని ఎంచుకోవాలని ఆయన అన్నారు. కుల సంఘాలు ఏవి కూడా గ్రూపులుగా విడిపోవద్దన్నారు. సీనియర్లు తమ అనుభవంతో పాటు యువతను పెద్ద ఎత్తున ప్రోత్సహించినప్పుడే కుల సంఘాలు మనుగడ సాగిస్తాయని ఆయన పేర్కొన్నారు.

### పిల్లి శ్రీనివాస్.. డైనమిక్ డేరింగ్ లీడర్...

అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హజరైన మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్ వెంకట్ రావు మట్లాడుతూ.. నేటి సమాజంలో ప్రతిది డబ్బుతో సాధ్యపడదన్నారు. పిల్లి శ్రీనివాస్ డైనమిక్ డేరింగ్ లీడర్ అని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు, అటంకాలు ఎదురైన ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్తున్న అధ్యక్షుడిగా పిల్లి శ్రీనివాస్ రావును ఆయన అభినందించారు. ఆయన సేవలు మున్నూరుకాపు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. అందరు ఆయనలా ధైర్యంగా ముందుకు సాగాలని వెంకట్ రావు సూచించారు.

### ఇది ఏ పార్టీకి, ఏ సంఘానికి పోటికాదు?..

తెలంగాణ మున్నూరు కాపు మహసభ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... తనపై ఎంతో నమ్మకంతో ముచ్చటగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకొని అధ్యక్షుడిగా హ్రాటిక్ సాధించడంలో మీ సహకారం, తోడ్పాటు మరువలేనిదన్నారు. మన ఈ సంఘం.. ఏ పార్టీకి గానీ, ఏ సంఘానికి గానీ, పోటికాదన్నారు. ఏ పార్టీకి మద్దతు (లేదు)కూడా ఇవ్వదన్నారు. ఇది ఇండిపెండేంట్‌గా ఉంటుందని శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్‌లో మనం సంఘం అన్ని కార్యక్రమాలు చేస్తుందని, అందరు సహయ సహకారాలు కూడా అవరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పటాన్‌చేరు అధ్యక్ష, కార్యదర్శులు బోజయ్య, ఉప్పరి రమేష్ కుమార్‌లు 3వ సారి అధ్యక్షుడిగా ఎన్నికైన పిల్లి శ్రీనివాస్ రావుకు పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వేధికపై అసినులైన నూతన కార్యవర్గానికి వారిరువురు అభినందనలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకర మహోత్సవ కార్యక్రమానికి తెలంగాణ వివిధ జిల్లాల నుంచి వచ్చిన కుల సంఘాలు, అధ్యక్షులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, నాయకులు తదితరులు హజరయ్యారు.









# తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం

- ఆద్యకళను పరిరక్షించుకోవాలి.



**కామారెడ్డి, జూన్ 01 ( మనం జిల్లా ప్రతినిధి ):** తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ., తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ, గిరిజన, జానపద కళాఖండాలు, పనిముట్లు,సంగీత వాద్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు. అలాంటి ఆద్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తేరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం,ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ., తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు. తేరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తేరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ, భాషా,సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ., సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉన్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ, మానవ హననానికి పూనుకున్నదని తెలిపింది.కవులు,రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య, యాదగిరి ఆడేపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్,లింగం, రామచంద్రం, విజయశ్రీ,మోహన్ రాజ్, రామచంద్రంలు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం



- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, జూన్ 1 (మనం న్యూస్): అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందించి, ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల పీఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాలతి కృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్ , వెంకటేశం గుప్తా, జహంగీర్, మధు సూధన్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న బోనాలు



**చేవెళ్ల, జూన్ 1 (మనం న్యూస్ ):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో మల్లన్న బోనాలు, కల్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి శ్రీమల్లికార్జున స్వామి సమేత అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన స్వామివారి కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన జగన్ గౌడ్ భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, రిపోర్టర్స్ సత్యం, యాదయ్య, మధుసూదన్ రెడ్డి,మల్లేష్, నాయకులు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య...



**కామారెడ్డి క్రైమ్, జూన్ 01 ( మనం న్యూస్ );** ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే., గర్గుల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గుండికాడి నర్సింలు ఆదివారం ఉదయం సంఘ భవనం వద్ద ఆత్మహత్య చేసుకొని ఉన్నట్లుగా గ్రామస్తులు గుర్తించారు. నర్సింలుకు సొంతంగా ఇల్లు కూడా లేదు. కేవలం ఆటో పైనే జీవనం సాగించేవాడు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వచ్చిన నుండి గిరాకీలు రాక ఆర్థిక ఇబ్బందులు రావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేవునిపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామ నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ

# వేడుకలకు కలెక్టరేట్ ముస్తాబు...

**కామారెడ్డి, జూన్ 01 ( మనం జిల్లా ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ ముస్తాబైంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేయనున్నారు. గతంలో ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు నిర్వహించేవారు. అయితే ప్రస్తుతం అకాల వర్షాల నేపథ్యంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ కార్యాలయ గార్డెన్‌లో ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద మొదటి విడతలో భాగంగా రూ.50వేల రుణాలకు సంబంధించి ఎంపికైన లబ్ధిదారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. పలు శాఖల శకటాలను ప్రదర్శించనున్నారు.





# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం 2 జూన్ 2025 | సంపుటి: 9 | సంచిక: 155 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


**ఆపరేషన్ సిందూర్‌పై రాయండి**
**రూ.10,000 ప్రైజ్ మనీ పొందండి**




'వ్యాసరచన' పోటీలకు ఎంట్రీల ఆహ్వానం 5

**బంగ్లాదేశ్ నోట్లపై హిందూ ఆలయాలు**



5

## రాష్ట్రావతరణ వేడుకల్లో

# సంక్షేమ పండుగ




### గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు
### నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం
### గ్రామ పరిపాలనాధికారులకు నియామక పత్రాలు
### పలు ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం

మనం బ్యూరో, హైదరాబాద్‌: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించనుంది. ఈమేరకు ఆయా శాఖల అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొత్త పథకాల ప్రకటన, నిధుల మంజూరు వంటి కార్యక్రమాలతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ప్రజలు సైతం ఈ పథకాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల, ఉద్యోగులకు డీఏ ప్రకటన వంటి ముఖ్యమైన పథకాలు ఈ సందర్భంగా సోమవారం నుంచి అమలులోకి రానున్నాయి. అంతేకాకుండా అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు భూ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నారు. అలాగే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం తొలి విడత నిధులు మంజూరు చేయనున్నారు. అలాగే, మిగిలి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ డీఏ ప్రకటన వంటి పథకాలు, నిర్ణయాల అమలుకు ప్రభుత్వం ఈరోజు శ్రీకారం చుట్టనుంది. దాదాపు 3500 మందిని రెవెన్యూ శాఖలోకి

...మిగతా 5లో

## ముఖ్య అతిథులుగా విదేశీయులు

### ఉత్సవాల్లో పాల్గొంటున్న ప్రపంచ సుందరి ఓపల్ సుచాతా, కితాక్క్యుషూ మేయర్ కజుహిసా టకేచీ
### అవతరణ వేడుకలకు తొలిసారి విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం

మనం బ్యూరో, హైదరాబాద్: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈమేరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్, నాంపల్లి గన్‌పార్క్‌ను సిద్ధం చేసింది. అవతరణ వేడుకలకు

...మిగతా 5లో

## 9 మందికి శౌర్య పతకాలు

పోలీసు సేవా పతకాలను ప్రకటించిన రవి గుప్తా

అవతరణ దినోత్సవాల్లో నేడు పురస్కారం 5




# 5న కేబినెట్

### కీలకాంశాలపై అందులో చర్చించాలని నిర్ణయం
### కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ

హైదరాబాద్, జూన్ 1: ఈ నెల 5 న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు. రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని,

...మిగతా 5లో






## పార్టీ బలోపేతానికి ఐడియాలివ్వండి



### కాంగ్రెస్ క్యాడర్‌తో మీనాక్షి నటరాజన్ వరుస భేటీలు
### మంత్రి పదవులకై ఆశావహుల వినతులు
### బీసీ కోటాలో మంత్రి పదవి కోరిన విజయశాంతి

హైదరాబాద్, మనం బ్యూరో: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎంపీ ఎన్నికల్లో

...మిగతా 5లో

## మోడీ పాలనపై ప్రజలకు విశ్వాసం



- జీరో టాలరెన్స్‌తో నీతిమంతమైన పాలన
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి కుటుంబ పార్టీలు
- పదాధికారుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మనం బ్యూరో: దేశమంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనపై నమ్మకం, విశ్వాసాన్ని కనబరుస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

...మిగతా 5లో






## 5న సిట్ విచారణకొస్తా!

### ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్ రావు

హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు విశ్రాంత ఐపీఎస్ అధికారి టి.ప్రభాకర్ రావు ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్) విచారణకు హాజరుకానున్నట్లు 5న సిట్ హాజరవుతానని చెప్పినట్టు సమాచారం. 14 నెలలుగా అమెరికాలో

...మిగతా 5లో

## ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించండి

### పిడమర్తి రవి, గజ్జెల కాంతం

హైదరాబాద్, మనం ప్రతినిధి: ఉద్యమకారులకు ప్రభుత్వం అండనివ్వాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లక్డీ కాపూల్ లోని అశోకా హోటల్‌లో రౌండ్ టేబుల్ జరిగింది. తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం

...మిగతా 5లో

# మా ప్లాట్లు మాకిప్పించండి

### 142 ఎకరాల టెక్స్‌టైల్ పార్కు భూమిని అక్రమంగా అమ్ముకుంటున్నరు

- చక్రం తిప్పిన మాజీ సీఎం కేసీఆర్ బంధువు
- 2019లో రూ.23 కోట్లతో 142 ఎకరాలకు ఒప్పందం
- జనవరి 12, 2024లో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం లేదు
- సీఎం సార్.. జోక్యం చేసుకుని మాకు న్యాయం చేయాలె
- హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్ పార్క్ నేత కార్మికుల వినతి









భాగ్యనగరం బ్యూరో, మనం న్యూస్: టెక్స్‌టైల్ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాలనే తలంపుతో 2002-05 మధ్యకాలంలో హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్ పార్క్‌కు చేయూతనందించాలని అప్పటి ప్రభుత్వాలు నిర్ణయించాయి. అదే క్రమంలో 108 మంది సభ్యులతో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ వర్తించే హైదరాబాద్ హైటెక్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటయ్యింది. ఇందులో భాగంగానే

...మిగతా 5లో



# నిప్పుతో ఆడుకుంటే కాలిపోతరు

### అమెరికాకు చైనా సీరియస్ వార్నింగ్

సింగపూర్, జూన్ 1: ఇండో-పసిఫిక్ ప్రాంతంలోలో చైనా దూకుడును అడ్డుకుంటామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. దీనిపై చైనా తీవ్రంగా స్పందించింది. తైవాన్ అంశాన్ని హెగ్సెత్ ప్రస్తావించడాన్ని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ తప్పుబట్టింది. చైనాను అదుపు చేసేందుకు తైవాన్ సమస్యను అమెరికా తీసుకురావడం సరికాదని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. నిప్పుతో ఆడుకోవద్దంటూ అగ్రరాజ్యానికి గట్టి హెచ్చరికలు చేశారు. తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారమని, దీనిలో మూడో దేశం జోక్యం మానుకోవాలని ఆయన మరోసారి స్పష్టం చేశారు. హెగ్సెత్ సింగపూర్లో జరిగిన అంతర్జాతీయ భద్రతా సదస్సుల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. భౌగోళిక, సముద్ర వివాదాల పరిష్కారంతో పాటు తైవాన్ విషయంలో చైనా ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. భవిష్యత్తులో ఆ దేశం నుంచి వచ్చే ముప్పును.. ముఖ్యంగా తైవ్వా దాని దూకుడు ప్రదర్శనను ఎదుర్కోవడానికి యూఎస్ విదేశాల్లో తన రక్షణను బలోపేతం చేస్తోందన్నారు. తైవాన్ను స్వాధీనం చేసుకోవడానికి చైనా దాని చుట్టూ సముద్రజలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని పేర్కొన్నారు. లాటిన్

...మిగతా 5లో




## 'మనం' మనంగా గెలవాలి..!!

మనం మనంగా ఎదగాలి
ఆటు పోట్లు వెన్నంటే నడిచినా
అవరోధాలు వలలై బంధించినా
అపరాధాలు చుట్టూ ముసురుకున్నా
పిడికిలి సడలని పటుత్వం
అణువణువునా నిండిపోవాలి
వారోత్సవాల వారధి పైన
నిరంతరం నడక సాగించాలి
నిర్విరామంగా పయనించాలి
అనేక మలుపుల్లో

గెలుపును ఆస్వాదించుకుంటూ
ఓటమికి ఎదురేగుతూ సాగిపోవాలి
మనం మన బలం మన ధ్యేయం
మన అనుకునే మన సాన్నిహిత్యన్ని
ఎల్లప్పుడూ మననం చేసుకోవాలి
ఒదుగుతూ ఎదగాలనే సంకల్పానికి
ఆజ్యం పోస్తూ వెలిగించాలి
అక్షరక్షరం సత్య వాక్కుతో కలకాలం
మస్తిష్కంలో స్థిరపడి పోవాలి
జీర్ణించుకోలేని వ్యవస్థ మనపై
నిప్పులు చిమ్ముతూ వస్తున్నా
ఎదుగులకు అడ్డుకట్టగా
వ్యతిరేకం ఎగసి తిరగబడినా
సౌమ్యంతో సామరస్యమై
అంతకు పదింతలు ఎదిగి కూర్చోవాలి
గుండె నిబ్బరమే పొరంగా
మౌనంతోనే విజయం సాధించుకోవాలి
పాళి కదిపిన చేత్తోనే
పావులు కదపక మెత్తగా కూర్చుంటే
ముళ్ళును ముళ్ళుతో తీసే సూత్రం
పఠించకుండా నిలబడితే
ముళ్ళ కంపలే దారి పొడుగునా
నీ పాదాలకు అడ్డుగా పేర్చుకుంటాయి
అడుగు కదిపిన బాటలోనే
బ్రతుకు మార్గం అన్వేషించాలి
ఏది ఎదురుగా నిలబడినా
తలబడి గెలిచే ధైర్యం నింపుకోవాలి
మనం మనంగా ఎదగాలి
ప్రతి పేజీలోను గెలుపాక్షరాలు
వజ్రాలై మెరిసిపోవాలి
మరో ప్రభంజనమై ముందుకెళ్ళుతూ
అవహేళన నోర్లను మూయించాలి
చక్కటి మార్గమే జీవన సారమై
అనునిత్యం అడుగులు కదపాలి
మనకు మనంగా పైపైకి ఎదుగుతూ
జీవితాన్ని పరిమళించాలి

**- నరెద్దుల రాజారెడ్డి**
9666016636

# నేతన్నల బతుకు వెతల 'కామ్‌గార్'



ఉద్యోగాలు గాకుండా చేతి వృత్తులు చేసుకుంటూ తెలుగులో కవిత్వం రాస్తున్న వారు చాలా అరుదు. అట్లాంటి వారిలో క్షౌరవృత్తి నుంచి వనపట్ల సుబ్బయ్య, మెకానిక్ వృత్తి చేస్తూ తెలుగు వెంకటేశ్, ప్రకాశం జిల్లా నుంచి సీటు కవర్లు కుట్టుకుంటూ నబీ కరీంఖాన్, స్వర్ణకార వృత్తి చేసుకుంటూ హైదరాబాద్ నుంచి దాసోజు కృష్ణమాచారి, జగిత్యాల నుంచి గౌడ వృత్తి చేసుకుంటూ నేరెళ్ల శ్రీనివాసగౌడ్, నేతవృత్తి నుంచి భూదాన్ పోచంపల్లికి చెందిన గజ్జెల రామకృష్ణ, సిరిసిల్ల నుంచి ఆడెపు లక్ష్మణ్లు ఉన్నారు. శ్రీనివాసగౌడ్ కథలు, నవలలు కూడా రాస్తున్నారు. గతంలో నల్లగొండ నుంచి అలీ పాన్ డబ్బా నడిపించిండు. హర్ ఏక్ మాల్ అమ్మిండు. నిజానికి చేతివృత్తులవారివి విరామమెరుగని జీవితం. కాయ కష్టం కావడంతో అలుపూ ఎక్కువే. అయినా అక్షరాల పూలు పూయిస్తున్న వీళ్లందరూ ఏటికి ఎదురీదుతున్న గజఈతగాళ్లు. వీరిలో బాల కార్మికుడిగా మొదలై జీవితాల్ని కైగడుతున్న కవి ఆడెపు లక్ష్మణ్.

నేత వృత్తిలో ఉంటూ ఆ జీవితంలోని లోతుపాతులను గతంలో 'రాత్పేలీ దివస్ పైలీ', 'సిరిసిల్ల నానీలు' పేరిట వెలువరించిన ఆడెపు లక్ష్మణ్ మూడో కవితా సంపుటి 'కామ్గార్'. ఇందులో సిరిసిల్లలో సాంచెలు (మరమగ్గాలు) నడిపే కార్మికుల వేదనాభరిత జీవితాలను కైగట్టిండు. ఆకలి చావులకు అడ్రస్గా మారిన అక్కడి నేతన్నల వెతలను, దు:ఖం, ధైన్యత, పేదరికాన్ని అక్షరాల్లో కండ్లల్లో నీళ్లు సుడులు తిరిగేలా లెక్కగట్టిండు. ఆత్మహత్యలు, అంతులేని చావులను గుండె తల్లడమల్లడ మయ్యేలా జెప్పిండు. లెఫ్ట్, తెలంగాణ ఉద్యమాలను తలుసుకున్నడు. రైతు, సామాన్యుడు, కామ్గార్లను కవిత్వమై పలవరించిండు. కలగానే మిగిలిని సొంతిల్లు, గ్రామీణ జీవితం, తల్లిపేగు లాంటి పుట్టినూరు, మానేరు వాగు, ఉపాధి కల్పించిన బతుకమ్మ చీరలపై మక్కువను కవిత్వమై పలకరించిండు. డప్పు శబ్దమై వినిపించిండు. భీవండి కార్మిక దోస్తులను, సిరిసిల్ల మిత్రులను యాద్జేసుకున్నడు. ఎస్సీ హాస్టల్లో దళిత బాలికలపై అత్యాచారాన్ని అక్షరాల్లో బంధించిండు. పద్మశాలి వృత్తి జీవితాన్ని పోగు పోగు సరిచేసి సింగిడి రంగుల అక్షరాల్లో నేసి తెలుగు పాఠకులకు అందించిండు. ఇందులో నేత వృత్తి జీవితానికి సంబంధించిన జోట, కండె, సట్టర, పోగు, సాపుడు మగ్గాలు, సరి, పిడుచ, పావుకోళ్లు తదితరాలను అందరికీ తెలియ జెప్పిండు. జోటలోంచి దారాన్ని సన్నని రంధ్రం నుంచి పీల్చిన ప్రతీసారి కొంత దూది, రంగులద్దిన కెమికల్స్ కడుపులోకి పోయి కాన్సర్ కారకాలయితాయి. బీడిలు చేయడంలో ఎలాంటి ప్రమాదముంటుందో, ఈ వృత్తిలోనూ అంతే హజార్డ్నెస్ ఉంటుంది. దురదృష్టవశాత్తు ఉత్తర తెలంగాణలో ఈ రెండు వృత్తుల్లో పద్మశాలీలే ఎక్కువగా ఉన్నారు. దీనికి పరిష్కారం వెతకాల్సిన సందర్భమిది.




ఆడెపు లక్ష్మణ్ ధైన్యత నిండిన అక్షరాల్లో నేత కార్మికుల బతుకుల బాగుకై గొంతెత్తిండు. కవిత్వమయిండు. మొత్తం 40 కవితల ఈ సంపుటికి మచ్చ ప్రభాకర్ ముందుమాట రాసిండు. దురదృష్టమేమిటంటే ముంబాయిలో ఉంటూ తెలుగు వారి ఉద్యమాలకు బాసటగా నిలిచిన మచ్చ ప్రభాకర్ అక్కడ ఆత్మహత్య చేసుకున్నాడు. అదో విషాదం. ఆయన మరణానంతరం ఈ పుస్తకం వెలువడిరది.

*ధావత్లలో ప్లేట్లు కడిగే కూలి తల్లిని*
*''బఫే ఎంగిలి సంస్కృతిలో*
*అన్న మెతుకులు కడుగుతూ*
*పళ్లాలకు చంటిపాపలా*
*శుభ్రంగా స్నానం చేయిస్తుంది''* అంటూ ఆమె శ్రమను గుర్తించిండు.

తినడానికి కడుపు నిండా తిండి ఎటూ లేదు, కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేక, చెదలు పట్టిన తడకల ఇంట్లో ఉంటూ ప్రభుత్వం అందజేసే ఇండ్లకోసం ప్రజలు పడుతున్న కష్టాలను తన స్వీయానుభవంలోంచి ఇట్లా చెప్పిండు.

*''చేతగాని వాడిలా*
*నిస్సహాయతలో కూరుకుపోతున్నట్లుగా ఉంది*
*ఇందిరా ఇల్లో... డబుల్ బెడ్ రూమో*
*తెల్లకార్డు, ఫోటోలు, దరఖాస్తు పట్టుకుని*
*రెవిన్యూ కార్యాలయం చుట్టూ*
*తిరిగి...తిరిగి...*
*సైకిలు కాళ్లు నొప్పెడ్తుతున్నాయి''* ఇది పేదవాడి వేదన. నిస్సహాయ స్థితిలో నుంచి వచ్చిన నిరసన.

ఆకలి, ఆత్మహత్యలు పర్యాయ పదాలుగా మారిన కార్మికుల జీవితాల్లోని వెతలను మెజారిటీ కవితల్లో లక్ష్మణ్ చిత్రించిండు. అక్షరాలు చదువుతూ ఉంటే అశ్రువులు రాక మానవు.

*''నేను చూస్తున్న మానేటి ఇసుకలోనే*
*రోజుకో శవాన్ని ఆత్మహత్యగా ప్రసవించే*
*నేత కార్మికుల ఆకలిచావుల శవదహనాలిక్కడే''* అంటూ ఆకలి చావులను,

*''తలదాచుకునే నీడకోసం*
*నాలుగు తిండిగింజలు దొరికే చోటు కోసం*
*వలస పక్షులై*
*పాచిపోయిన అన్నపుముద్దలా*
*పాలిపోయిన ముఖాలతో తిరుగుతుంటారు*
*అణగారిన శ్రామిక జనం''* అంటూ వలస బతుకులను మన ముందుంచిండు.

ఈ వలస బతుక్కు భరోసా కల్పించిన బతుకమ్మ చీరెలను స్వాగతించిండు. బతుకమ్మ చీరెలు పద్మశాలీల బతుకుల్లో వెన్నెలలు కురిపించాయని చెప్పిండు.

*''ఆకలి చావుల*
*సిరిసిల్లాకు*
*కళ వచ్చినట్లుంది*
*బతుకమ్మ చీరల*
*ధగధగలతో*
*ఆకలి బతుకుల్లో*
*సింగిడీ విరిసినట్టుంది''* అని సంతోషాన్ని వ్యక్తం చేసిండు.

రాజకీయ కుయుక్తులతో కొందరు బతుకమ్మ చీరెలు నాసిరకంగా ఉన్నాయని తగలబెట్టడంతో, వాటిని నేసిన చేతులు కావడంతో తల్లడిల్లిండు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిపై మట్టికొట్టకండని ఆర్తితో అర్థించిండు.

*''నేతనేసిన చేతులను*
*మంటల్లో కాల్చకుండ్రి*
*నేసిన చీరను మంటలకర్పిస్తే*
*మా దేహాలకు చితి పెట్టినట్లే కదా''*

ఉచితంగా చీరలు అందిస్తే దాన్ని రాజకీయ లబ్ధి కోసం ఎవరో రెచ్చగొడితే రోడ్డు మీదికి వచ్చి మంటల్లో తగలేయడమంటే ఉత్పత్తిని, శ్రమను అగౌరవ పరచడమే. ఇష్టం లేకుంటే తీసుకోకుండా కూడా ఉండవచ్చు. కానీ రాజకీయ నాయకుల చేతిలో పావులుగా మారిండ్రు కొందరు. వారికి హితవు చెప్పిండు.

*''మేము కూలోల్లమై రాత్రింబవళ్లు*
*కండ్లల్ల వత్తులేసుకుని బక్క పానాలను*
*మా సాంచెలకు బలిచ్చినం*
*మార్కండేయ వారసులం*
*మమ్ముల కనికరించి ఏ శివుడూ*
*మూడో కన్ను తెరువలేదు''* అని సాంచెలకు బలవుతున్న కార్మికుల జీవితాలను కైగట్టిండు.

*''పుట్టుక తెలుసుకున్నోడు*
*చావు ఎన్నిరకాలో...*
*ఎలా చావాలో...*
*లెక్కల్లో బేరీజు వేసుకుంటాడు''* అంటూ ఆత్మహత్యకూ ఓ బతుకు లెక్కుందని చెప్పిండు.

*''చావుతో పాటు*
*నాతో వచ్చే ఆత్మగల్ల*
*అక్షరాల మౌనభాషిత*
*నా బతుకు నిశ్శబ్ద రోదన''* జీవితపు లోతుల్ని చిత్రించిండు.

'రెక్కల గాయాలు' కవితలో తెలంగాణ ఉద్యమాన్ని కైగట్టిండు.

*'సిరిశాల ఉరిశాల కాదిప్పుడు*
*ఇది ఉద్యమశాల*
*కవుల ధిక్కారశాల*
*బక్కచిక్కిన నేతన్నల*
*నీడనిచ్చే చెట్టు'* అంటూ ఉద్యమాల ద్వారా అందిన బతుకు భరోసాను ఆశావహ దృక్కోణంతో కైగట్టిండు.

కార్మికుల ఉద్యమాలను, చట్టం ఆసాముల చుట్టంగా మారడాన్ని, శ్రమ దోపిడీని 'కార్మికోద్యమం' కవితలో చెప్పిండు. నోస్టాల్జిక్గా ఊరుని యాద్జేసుకుంటాడు. ఎలగందుల నారయ పుట్టిన దోమినార్ ఎలగందులను గుండెలకద్దుకున్నడు. ప్రయాణీకుల జీవితాల చుట్టూ తిరిగే 'బస్టాండ్' కవితలో వలస బతుకుల దు:ఖ గాయాల్ని తడిమిండు.

వెతలమయమయిన సిరిసిల్ల నేతన్నల జీవితాలను స్వీయానుభవంతో లక్ష్మణ్ అక్షరబద్ధం చేసిండు. వ్యక్తీకరణ, ఇమేజరీని ఇంకా మెరుగు పరుచుకోవాల్సిన అవసరమున్నది. 'తడకల ఇంట్లో చెదల మోత' అన్నాడు. చెదలు నిశ్శబ్దంగా మనకు తెలియకుండానే మొత్తం నాశనం చేస్తుంది. దాన్ని 'మోత'గా శబ్దీకరించడం కుదరలేదు. ఇట్లాంటి ఒకటి రెండు వ్యక్తీకరణలు పంటికింద రాయిలా ఉన్నాయి. మిగతా పోయెట్రీ అంతా శ్రామిక వాసనతో సిరిసిల్లలో పాఠకుల్ని పర్యటింప జేస్తుంది.

అవిశ్రాంత జీవిత పోరాటంలో అక్షరాల పోగులను పడుగు పేకలుగా అల్లి మనకు అందించిన కవి ఆడెపు లక్ష్మీపతి. రాత్పేలీ, దివస్ పైలీ తేడా లేకుండా సాంచెల శబ్దాల మధ్యన పట్టించుకోకుండా పోయిన గొంతును బలంగా వినిపించిండు. ఒక వైపు కోటీశ్వరులున్న సిరిసిల్లలోనే దీపం కింద చీకటి లాగా ఆత్మహత్యలవైపు నెట్టివేయబడుతున్న చేనేత సమాజమున్నది. ఈ సమాజం గురించి అత్యంత ఆర్తితో, అర్థింపుతో ఆడెపు లక్ష్మణ్ కవిత్వమల్లిండు.

**- డా. సంగిశెట్టి శ్రీనివాస్**
9849220321

# అవును శేషేంద్ర మండేసూర్యుడే!

*శ్రావణమేగుదెంచెను, విశాలనభమ్ముల మేఘమాలికా*
*రావపరంపరల్ శ్రవణ రమ్యములై వినిపించె, మాధురీ*
*భావములంకురించి మధుపాత్రను జేసె మదంతరంగమున్*
*నీవదనారవిందమొక నిస్తుల శోభ వెలార్చి నెచ్చెలీ!*



మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ 'తొలకరి' పద్యాల్లో ఇదొకటి. వారి యౌవన తొలిదశలోని పద్యమిది. ఉన్నత పాఠశాల చదువులవరకే, వృత్తి, పద్ధతి, భాష్యం సమీక్ష, టీక, టుప్టీక, కారిక, వార్తికం, వివేకం, వ్యాఖ్యానం... వంటి అనేక వివరణ ప్రక్రియల ద్వారా అధ్యయనం చేసిన ఒక మహా భావుకుని కలం నుండి జాల్వారి అంతరంగావిష్కరణం శ్రావణం లాగా, నీలమేఘాల్లాగా, నిస్తులశోభలాగా ఉంది. ఈ వివేచనం కూడా ఓ భావుకునికే సాధ్యం.

సాహిత్య శాస్త్రాలు కూలంకషంగా చదివిన భావుకులెవరైనా తమ తొలి రచనల్లో, తెలుగులో అయితే పద్యానికే ప్రాధాన్య మిస్తారు. సంస్కృతంలో అయితే శ్లోకానికే పీట వేస్తారు. సంస్కృతం, ఇంగ్లీషు, తెలుగు కావ్యాలు, కావ్యశాస్త్రాలు వారి కౌమార యౌవనాల్లోనే వివేచనతో కూడిన విశ్లేషణ చేసే శక్తి సంపాదించు కొన్న కారణంగా అపూర్వ సృజనశక్తితో ఆధునికాంధ్ర సాహిత్యంలో అడుగుపెట్టారు మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ.

అందుకే సొరాబు, ఋతుఘోష, పక్షులు వంటి సలాక్షణిక కావ్యసాహిత్యం జాల్వారింది. నాకు పద్యమంటే పంచప్రాణాలు అనగలిగిన స్థిత ప్రజ్ఞ ఏర్పడింది. ఆ తర్వాత వచన గేయ, వచన కవిత్వాల వైపే వారు మొగ్గినా సాహిత్యంలోని ఏ ప్రక్రియనూ ఏనాడూ వారు వ్యతిరేకించలేదు. పైగా మనమందరం కలిసి ఒక దిక్కుకు నడుద్దాం అన్నారు. కవిసేన మేనిఫెస్టో తలుపులు తెరుస్తూ సౌందర్యం నుండి ప్రజలవైపుగా దేశం వైపుగా నడచిన ఈ వాక్యాలు చూడండి!

కవి పూలతో పోట్లాడుతాడు, పూల తోటలతో పోట్లాడుతాడు, మేఘాల సేనలతో పోట్లాడుతాడు, తుఫానులతో పోట్లాడుతాడు. పోట్లాట వాడు బతకడానికి పీల్చే ఊపిరి. చేతులు నలపడం చిత్తం అనడం వాడి పనికాదు. భయమెందుకు! నీకోసం భయపడడం కంటే నీ దేశం కోసం భయపడు; అయ్యో! ఏమైపోతోంది ఇదంతా అని ఆందోళన చెందు; నీవుపొందే చిన్న నష్టాల కంటే నీదేశమూ నీ ప్రజలూ పొందే నష్టాలెంత పెద్దవో అర్థం చేసుకో! నీవు కవివే అర్థం చేసుకోలేకపోతే, సామాన్య ప్రజలెట్లా అర్థం చేసుకుంటారు ఈ జరుగుతున్న సర్వనాశనాన్ని.

జనహితం, దేశహితం నిమిత్తం నీకుకలిగే నష్టాన్ని లెక్కించ రాదని చెప్పడం వల్ల కవి శేషేన్ ఎటువైపు నిలిచాడో అర్థమవు తుంది.క్రొవ్వొత్తి కరుగుతుంది. కానీ వెలుగునిస్తుంది. కవీ అంతే! అయితే ప్రాచీన నిర్వచనం ప్రకారం కవి జ్ఞాని, పండితుడు, భావుకుడు. ఇవన్నీ ఉన్న వారికే సృజనశక్తి ఉంటుంది.

స్వామి వివేకానంద శిష్యులు బుద్ధానంద ఇలా వివేచిస్తారు. ఒక వ్యక్తిలో సంకల్పశక్తి నిర్మాణం కావాలంటే మొదట అతడు సమ్యక్ చింతనం (Right thinking) చేయాలి. దానితో సరియైన దారిని ఎంచుకోగలుగుతాడు. ఆ తర్వాత అతను ప్రగాఢ చింతనం (deep & thinking) చేయాలి. దీనితో అంతరాంతరాల్లోకి వెళ్ళి పోగలుగుతాడు. ఆ తర్వాత స్వేచ్ఛా చింతనం (Free& thinking) చేస్తాడు. తనదైన సొంత గొంతుక విప్పే అవకాశం కలుగుతుంది. అప్పుడే అతని సృజనశక్తి వల్ల (Creativity) బ్రహ్మాండమైన వినూత్నా విష్కరణలు జరుగుతాయి. ఈ విషయం ఒక్క సాహిత్యానికే కాదు. అన్ని వినూత్నాంశాలకు వర్తిస్తుంది.

ఇవన్నీ క్రమ పరిణతిలో మహాకవి శేషేంద్రశర్మలో కనిపిస్తాయి. సృజనశక్తి + సంకల్పశక్తి కారణంగానే నాదేశం నా ప్రజల అనే ఆధునిక మహాభారతాన్ని వారు నిర్మించగలిగారు. మేనిఫెస్టోలో చెప్పిన ఈ అంశాలు నాదేశం-నాప్రజలుకు సరిగా వర్తిస్తాయి. కవిగొంతు మండే అగ్ని జ్వాల. కవి తన కశ్మల శరీరాన్ని దగ్ధం చేసుకొని తప్త సువర్ణ ద్రవంగా ప్రవహిస్తాడు తన దేశపు దారుల్లో' (పుట:3)

నీతి ధైర్యం బుద్ధి పూర్వకంగా పెంచుకో; నీవు మంచి కవివవుతావు. మంచి కవి అంటే ఆధునిక కవి.(పుట:8)

మీభావాలు ఎప్పుడూ ఎవ్వరి కాళ్ళూ నడవని దేశాలుగా ఉండాలి. మీ చేతన మానవచరిత్రకు తెలిసిన ఏహద్దులూ తెలీని దేశ ద్రిమ్మరిలా ఉండాలి. మీ నడకలు అడవుల్లో నిర్భయంగా తిరిగే సింహాల్లా ఉండాలి. చీకటి వెలుతురుల్లో కొందరు చీకటినే కోరుకుంటారు. వెలుతురుకు మొహం చూపించరు. మీరెటుపోతారో తేల్చుకోండి మొదట...(పుట :9)

ఇవన్నీ శేషేంద్రే చెప్పారు. దర్శించి, అనుభవించి మరీ చెప్పారు. ఊరకే చూచి చెప్పడం కాదు, ఒక మహాదార్శనికునిగా చెప్పారు.

ఆధునిక మహాకావ్యంలోని ప్రజాపర్వంలో వారి భావభౌతిక రూపం స్పష్టంగా కనిపిస్తుంది. 1975న దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు అందరూ ఇది అత్యాచార పర్వం అన్నారు. కవుల గళాలకు సంకెళ్లు వేయబడ్డ ఆతరుణంలో శేషేంద్ర ఇలా నినదించారు.

'లేస్తోంది ఉషఃకాంతుల్లోంచి ఒక హస్తం! ఆహస్తం కాలం అనే నిరంతర శ్రామికుడి సమస్తం; మనిషి పొలాల్లో ప్రవహించే చెమటలో రక్తంలో మునిగిలేస్తోంది. దూర దూరాలకు సిందూరకాంతులు చిందుతూ ఉంది'

ఆధునిక ఋషి వంటి వారు వినోబాభావేనే ఆ ఎమర్జెన్సీ కాలాన్ని అనుశాసనిక పర్వం అన్నారు. సంపూర్ణ క్రాంతికై ఒకవైపు జయప్రకాశ్ నారాయణ్ నినదిస్తూంటే, ఆయన అనుయాయులు సత్యాగ్రహోద్యమంలో దూకి రెండో స్వాతంత్ర పోరాటమిది అంటోంటే స్వేచ్ఛా పిపాసి అయిన కవి తన గళ మెత్తాడు. అలా గళమెత్తి విప్లవ భాషా విధాతగా నిలిచారు శేషేంద్ర.

ఉషఃకాంతుల్లోంచి లేచిన ఆ హస్తం కాలం. ఆకాలమే శ్రామికుడు. ఒట్టి శ్రామికుడు కాడు. నిరంతర శ్రామికుడు. అందుకే నిత్య చైతన్యంతో ఉంటుంది. ఆ హస్తానికి మూలమైన మనిషి లేస్తున్నది. సిందూర కాంతులు దూరదూరాలకు చిమ్ము తున్నది.

అవును దూరతీరాల వరకు వ్యాపించిన దేశంలోని అత్యాచార తమః పటాళాలు ఈ దెబ్బతో పటాపంచలై పోతాయి. ఈ భావాన్ని వ్యాప్తం చేసే ఆ పంక్తుల వెనువెంటనే ఇలా అంటారు.

నేను ధాన్యంలో నుంచి పుట్టాను; ధాన్యం కోసమే బ్రతుకుతాను; మరణించిధాన్యంలోకే వెళ్లిపోతాను. (పుట:1)

ధాన్యం ఆహారం; ధాన్యంలో బీజం ఉంది; బీజంలో ప్రాణం ఉంది. ఆప్రాణం కోసమే బ్రతుకుతా దేశ స్వేచ్ఛా మానవుడు; లేదా కవి. మరణిస్తే మళ్లీ ధాన్యంలోకే వెళ్లిపోతాడు.

ధాన్యం జీవాత్మకు ప్రతీక. ధాన్యం కోసమంటే సామాజికాత్మ వికాసంకోసమని అర్థం. జీవాత్మ పరమాత్మ. మరణించి మళ్లీ ధాన్యంలోకేపోతాను అంటే విశ్వాత్మలోకే పోతాను అంటు న్నాడన్న మాట. ఇంత అంతరార్థం తాత్త్వికార్థం శేషేంద్ర అక్షరాలన్నిటా నిక్షిప్తమై ఉంటుంది. అందుకే అలీ సర్దార్ జాఫ్రీ ఇలా అంటారు.




ఈ కావ్యంలో మహత్తర తాత్త్విక సమావిష్కారము ఆధునిక యుగీన వైప్లవ్య చేతన సమ్మిళితమై ఉన్నాయి. వాటి బీజాలు ప్రాచీన యజుర్వేదీయ గర్భాంతరాల్లో నిక్షిప్తంగా ఉన్నాయి. కాలక్రమంలో తీవ్రతరం అవుతూ ముందుకు సాగుతాయి. అవే భారతీయ చేతన బీజాలు.

ఈ తాత్త్విక విషయమై అనుకూల ఐక్యరూప గతితార్కిక పరిణామ సిద్ధాంతం. లోకంలో అన్నీ మారుతాయి కాని మరణించవు. అన్నం జీవులందరికీ పంచబడాలి. ఇదే హెన్రిక్ షిమ్మర్ అనే జర్మన్ వేదాంతి చర్చిస్తూ తైత్తిరీమోపనిషత్తును వైశ్విక కమ్యూనిస్టు మేనిఫెస్టో అన్నాడు. ఈ తాత్పర్యమే 'నాదేశం-నా ప్రజలు'లో ప్రతివాక్యంలో పల్లవిస్తూ శిరస్సు నెత్తుతూ ముందుకుసాగిపోతుంది...'

శేషేంద్ర కవిత్వంలోని బీజాలు యజుర్వేదీయ గర్భాంతరాల్లో నిక్షిప్తమై ఉన్నాయి అని కదా ఈ విమర్శకుల అభిప్రాయం. యజుర్వేదం ఓంద్యౌఃశాంతిఃనుండి సామాశాంతిరేధి వరకు చెప్పిన అన్ని మంత్రాలను బట్టి సర్వత్రాశాంతి నిర్మాణానికే ప్రత్యక్షరం ప్రాదుర్భవించినట్లు తెలియజేస్తున్నది. ఈ వైప్లవ్యచేతనకాధారమైన ఆబీజాలను తైపారు వేసి పరిశీలిం చినప్పుడు శేషేంద్ర ఎంత ప్రగాఢచింతనాపరులో అర్థమవు తుంది. భారతీయ చేత బీజాలయంలో అవే అనుకూల ఐక్య రూపగతి తార్కిక సిద్ధాంతమంటూ గతి తార్కి సిద్ధాంతానికి అనుకూల ఐక్యరూపాన్ని పూర్వభాగం చేర్చడంలోని అంతరా ర్థాన్ని అధ్యయనం చేయవలసి ఉంది. పైగా అన్నం బ్రహ్మేతి వ్యజానాత్, ప్రాణోబ్రహ్మేతి వ్యజానాత్, ఆనందోబ్రహ్మేతి వ్యజానాత్... అని అన్నం నుండి ఆనందం వరకు భారతీయ చైతన్య సిద్ధాంతాన్ని వైశ్విక కమ్యూనిస్టు మేనిఫెస్టోగా ప్రకటిం చడం అపూర్వం.

ప్రపంచం బట్టలు కట్టని కాలంలోనే మనిషి బ్రతుకు తెరువు పరమార్థాన్ని మన వేదాలు-మన ఉపనిషత్తులు ప్రవచించా యన్నంత వరకు ఈ వైమర్శిక ప్రజ్ఞానం వెల్లడం నిజంగా మనకు గర్వకారణం.

ఆధునిక మహాభారతం విశ్లేషించినవారు తాత్త్వికతను గురించి, ఆ భూమిక కారణంగానే ఈ కావ్యం సమున్నత స్థానంలో నిలిచినవైనాన్ని గురించి ఇలా వివరిస్తారు. కవి వ్యక్తిత్వాన్ని మేళవించి మరీ ప్రస్తుతిస్తారు. పాశ్చాత్య కళలలో ఉన్న ఆధునికత, పాశ్చాత్య చింతనలో ఉన్న సామాజిక స్పృహ సంపృక్తమై జన్మ ఎత్తిన మహాకవి శేషేంద్ర.

శేషేంద్ర చదవడం విప్లవ సంగీతాన్ని వినడమే. ఏ సంగీతం కర్మాచరణ ప్రేరకమో, మహోత్తేజోదాయకమో దాన్ని, ఆ అనుభూతి ఒక సుగంధిల స్వప్నం, ఒక పూల తీగ, ఒక కొండవాగు. ఇలా ప్రతీకలుగా చెపుతూ పోవలసిందే తప్ప వేరే మార్గం లేదు. శేషేంద్ర కవిత్వమంతా లావా ప్రవాహంలాంటి ప్రతీకల ప్రోతస్సు, ఆ కవితలకు పనిముట్లు అలంకారాలు, బింబాలు, ప్రతీకలు శబ్దాలు. నిస్సందేహంగా శేషేంద్ర విప్లవ కవిత్వ భాషా నిర్మాత.

శేషేంద్ర కవిత్వం చదవకుండా రచయితకు ఆధునిక కవిత్వం కుదరనే కుదరదు. ప్రాచీన మహాభారతాన్ని చదివితే ఎంత పరిజ్ఞానం పెరుగుతుందో, ఎంత మానసికవికాసం జరుగుతుందో, ఆధునిక మహాభారతం (నాదేశం-నాప్రజలు) చదివితే ఆధునిక కవిత్వ నిర్మాణ మార్గానికి ఒక శాస్త్రం లభిస్తుంది, భావనలో చైతన్యం ప్రకాశిస్తుంది, భాష పదునెక్కుతుంది. భాగవతకర్త పోతన పరితలను వశం చేసికొన్నట్టుగా ఆధునిక సంక్లిష్ట మానవుణ్ణి శేషేంద్ర పట్టుకొంటారు. నామార్గం చూచి నీమార్గం ఎన్నుకో అని బోధిస్తారు.

నేను మానవజీవిత పొలాలన్నీ దున్నుతా, (పుట:1) ఎంతబలమైన అభివ్యక్తో చూడండి! అవును ఈ పొలాల్ని దున్నేదెందుకు! పొలానికి సంస్కారం కొరకు. సంస్కారం పొందిన పొలాన్ని ఏంచేస్తారు! బీజాలు నాటుతారు. ఇక్కడ జీవిత పొలాల్ని దున్నితే నాటే భావబీజాలతో ఆ పొలం పండినట్లుగా ఈ మనిషి పండిపోతాడు(పరిణతి చెందుతాడు).

ఈచెట్లు పూలెందుకు పూస్తాయి; ఈనికృష్టపు నాగరకత విడిచే బొగ్గుపులుసు వాయువు పీలుస్తూ.(పుట:8)

తనను చెడు ఆక్రమిస్తున్నా మంచినిపంచి పెట్టాలి అనే సందేశం ధ్వనిస్తోంది. కాని ఆ చెడులో తన అస్తిత్వం పోయే ట్టయితే ఈ చెట్లు పూలు పూయరాదు! మరి ఏం పూయాలి. పై పాదాల వెనువెంటనే వచ్చిన ఈ పాదం చూడండి!

ఇవి బుల్లెట్లెందుకు పూయవు? అని కేక వేస్తా!

జలకాలుష్యం, ధ్వనికాలుష్యం, నైతిక-మానవతల కాలుష్యం, మానవ మేధాకాలుష్యం అరికట్టలేని పరిస్థితులు దాపురించి నప్పుడు వచ్చేదేమిటి ప్రళయమే. జల ప్రళయాల తదనంతరం నవీనయుగ ప్రాదుర్భావాన్ని భారతీయ పౌరాణిక తాత్త్వికచింతనా పరులైన మహాకవి శేషేంద్ర నిజంగా ఒక యుగద్రష్టగా ప్రవచించారు. యుగద్రష్టగా కీర్తిగడించారు.

నిజంగా మహాకవి శేషేంద్రను మీ ముందు ఒక ద్రష్టగా, ఒక స్రష్టగా నిలపడంలో నేనెంత మాత్రం లోనికి వెళ్లలేదు; తెరతీయడం మాత్రమే జరిగింది; మీరు లోనికి వెళ్లండి! ఎంత చెట్టుకంతగాలి! అయితే ప్రగాఢచింతనం చేయండి! ఒక దేశపు జెండాకున్నంత పొగరు నాక్కూడా ఉంది అంటూ ముందుకురండి! మున్ముందుకురండి!! మండే సూర్యుళ్లయి విహరించండి!!!

**- ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**

## చేవ చచ్చిన చెట్టు



ఇంటి ముందు
నిలబడి నీడనిచ్చేది
ఆకుపచ్చ చెట్టు ఆరోగ్యకర గాలి వీస్తూ !

మాటమార్చే మోసకారి
మోసంలో దిట్ట మాటకారి
మంత్రాలకు చింతకాయలు రాలవు కదా
కడుపు నిండదూ బతుకు పచ్చగా పండదు

చెట్టుతో పోల్చకు మనిషిని
తప్పుతప్పు
ఇప్పటికే బాయిల కప్పలతీరు చూసేదీ వినేదీ
నిజమని నమ్మి అధికార అందల కిరీటం అందిస్తే
చేతిలో కరవాలంలా ఆటాడడం
కత్తితో క్రరతో బతుకిచ్చిన ప్రాణుల పంజర
బంధనాలు సంకెళ్ళు చూపితివి

మళ్ళీ మరో అవకాశంకోసం చూస్తున్న కళ్ళూ
మెదడు
తలెత్తుకున్న వారినే
శంకరగిరి మాన్యాలూ పట్టించే పనిలో

అయినా
చేవచచ్చిన నాయకుడూ చింతజచ్చిన పులుపూ
షోపుటప్ కే కదా
చేవలేని చెట్టు నీడనివ్వదు
నింగిని తాకే మొండి అది
లాలన పాలన తెలియని చెయ్యిదే
రాజకీయ జూదం రువ్వే తిరకాసు సోయగం
లలనాంగన సుమచేలాంచలం ఊపే కరపత్రాల
చిరునవ్వు

కొమ్మల్లేని చెట్టుగాలి శూన్యలోకం
గార్డ్ సిగ్నల్ లేని రైలుబండి ప్రయాణం

**- డా.టి. రాధాకృష్ణమాచార్యులు**
9849305871

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
**manamlekhalu@gmail.com**
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
**- ఎడిటర్**

# ఆపరేషన్ సిందూర్ పై రాయండి.. పది వేల ప్రైజ్ మనీ పొందండి

- **'వ్యాసరచన' పోటీలకు ఎంట్రీల ఆహ్వానం**

**ఢిల్లీ, జూన్ 1, 2025:** 'ఆపరేషన్ సిందూర్'పై ఆన్ లైన్ లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్టు రక్షణశాఖ ఒక ప్రకటన చేసింది. ఆసక్తి ఉన్న వారు 30వ తేదీ వరకు తమ వ్యాసాలను పంపించుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో 500 నుంచి 600 పదాల్లో వ్యాసం పూర్తి చేయాలి. అయితే, ఒకరు ఒకేసారి పాల్గొనాలన్న నిబంధన కూడా విధించింది. ఉత్తమ వ్యాసకర్తల నుంచి ముగ్గురిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ప్రైజ్ మనీ ఇస్తారు. ఇదే కాదు, టాప్ లో నిలిచిన 200 మందికి ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సైనికులతో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. mygov.in లో లాగిన్ అయ్యి వ్యాసరచన పోటీల్లో పాల్గొనవచ్చు.

# సంక్షేమ పండుగ

(మూడవ పేజీ తరువాయి)

తీసుకునేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమైంది. వీటితో పాటు గ్రామ పరిపాలన అధికారులకు నియామకపత్రాలను కూడా ఇవ్వనుంది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో అసైన్డ్ భూములను సాగు చేస్తున్న పేద రైతులకు పట్టాలను సైతం ప్రభుత్వం మంజూరు చేయనుంది. వీటితో పాటు జూన్ మూడో తేదీన భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను ప్రారంభించనుంది. ఈ సదస్సులకు సంబంధించి ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా సదస్సులను నిర్వహించగా, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఇక రైతు భరోసా పథకం కింద పెండింగ్‌లో ఉన్న నిధులను ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా ప్రభుత్వం విడుదల చేయనుంది. మే నెలలోనే వీటిని చెల్లించాల్సి ఉండగా, పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఇది వాయిదా పడింది. అలాగే, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 2 డీఏల పైన సైతం ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభం కానుంది. కృత్రిమ మేధ సేవలను ఉపయోగించుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటి వరకు రెండు విడుతలుగా 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయగా, నేటి నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎస్సార్వో కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలు ప్రారంభం కానున్నాయి.

## ముఖ్య అతిథులుగా
# విదేశీయులు

(మూడవ పేజీ తరువాయి)

తొలిసారిగా విదేశీ ప్రతినిధులకు ప్రభుత్వం ఆహ్వానం పలికింది. కాగా, సోమవారం నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మిస్ వరల్డ్ 2025 విజేత థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతా సహా పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలోనే జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచి ప్రతినిధి బృందం ఆదివారం హైదరాబాద్‌కు చేరుకుంది. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే అవతరణ వేడుకలకు ఈ బృంద సభ్యులు హాజరుకానున్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌లో తెలంగాణ ప్రభుత్వం, కితాక్యుషూ పరస్పర సహకార ఒప్పందం చేసుకోనున్నారు. ఇటీవల విదేశీ పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కితాక్యుషూ సిటీని సందర్శించారు. ఈ నగరంలో వీధులు సహా అన్ని ప్రాంతాలనూ శుభ్రంగా ఉంచుతూ పౌరులకు మంచి సేవలు అందించడం రేవంత్ రెడ్డిని ఎంతో ఆకట్టుకుంది. రాష్ట్ర అవతరణ వేడుకలకు హాజరు కావాలని కితాక్యుషూ మేయర్ టకేజీను ఆహ్వానించారు. సీఎం ఆహ్వానం మేరకు రాష్ట్ర అవతరణ వేడుకలలో పాల్గొనేందుకు జపాన్ ప్రతినిధి బృందం హైదరాబాద్ చేరుకుంది.

# 5న కేబినెట్

(మూడవ పేజీ తరువాయి)

అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు. మరింత లోతుగా విశ్లేషించి లబ్ధిదారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

# మా ప్లాట్లు మాకిప్పించండి

(మూడవ పేజీ తరువాయి)

ప్రస్తుత రంగారెడ్డి జిల్లా కొల్లూరు మండలం చేగూరు గ్రామంలో 142 ఎకరాల భూమిని పేద పద్మశాలి సామాజికవర్గానికి చెందిన నేత కార్మికులు సొంత డబ్బుతో కొనుగోలు చేశారు. సభ్యులకు వెయ్యి, రెండు వేలు, నాలుగు వేల గజాల చొప్పున స్థలం కేటాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలను అందించగా.. హెచ్‌హెచ్‌టీపీ చైర్మన్ ఉప్పల నర్సయ్య, డైరెక్టర్ ఘన్‌శ్యాం సరోడె వ్యవహరించిన తీరు విమర్శలకు తావిస్తున్నది. టెక్స్‌టైల్ పార్క్‌కు చెందిన 142 ఎకరాల భూమిని దక్కించుకునేందుకు 2019లో టీఆర్ఎస్ అలియాస్ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు బంధువైన మేచినేని రాజశేఖర్‌రావు రంగంలోకి దిగి కొలగోని రాజగోపాల్‌రెడ్డితో కలిసి రూ.23 కోట్లకు ఒప్పందం కుదుర్చుకోవడం విమర్శలకు తావిచ్చింది. పేద పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నేత కార్మికులు 20 వేల మందికి ఉపాధి కల్పించాలనే సమున్నత ఆశయంతో రూపొందించుకున్న హెచ్‌హెచ్‌టీపీకి చెందిన 142 ఎకరాల భూమిని కారుచవకగా కొట్టేసేందుకు మేచినేని రాజశేఖర్‌రావు చక్రం తిప్పారని టెక్స్‌టైల్ పార్క్ బాధితులు గజం శ్రీరాములు, చిలుక రవి, మామిడాల సురేంద్ర ఆరోపించారు.

ఈ మేరకు గజం శ్రీరాములు, చిలుక రవి, మామిడాల సురేంద్ర టెక్స్‌టైల్ పార్క్ విషయంలో జరిగిన మోసం గురించి వివరించారు. వివిధ కోర్టుల్లో కేసులు నడుస్తుండగానే టెక్స్‌టైల్ పార్క్ షేర్లను అడ్డదారిలో సొంతం చేసుకున్న చైర్మన్ ఉప్పల నర్సయ్య, డైరెక్టర్ ఘన్‌శ్యాం సరోడె 142 ఎకరాల భూమిని విక్రయించేందుకు యత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చైర్మన్, డైరెక్టర్‌ల వ్యవహారాలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు పూర్తి స్థాయిలో సహకరించారని సమున్నత ఆశయంతో ముందుకు వచ్చిన వారిని నిలువునా ముంచేందుకు కుట్ర చేశారని.. ఇందులో భాగంగానే దాదాపు 30 మంది సభ్యులను నయానా, భయానా వేధింపులకు గురి చేసి వారిని తప్పించేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించిన రూ.12 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.1.10 కోట్లతో చైర్మన్ ఉప్పల నర్సయ్య, ఘన్‌శ్యాం సరోడెతో పాటు డైరెక్టర్లు సామలేటి రాజు, రేగొండ మాణిక్యం, రేగొండ మార్కండేయ తదితరులు సంబంధిత భూమిలో షెడ్డులను నిర్మించుకుని మిగతా డబ్బు దండుకున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వ రాయితీ కోసం సభ్యులకు భూమిలో వాటా ఇవ్వలేమని.. షేర్లు ఇస్తున్నామని నమ్మబలికి.. కేంద్ర ప్రభుత్వానికి మాత్రం షేర్లు కేటాయించామని అబద్ధం చెప్పారని కేటాయింపులు కేవలం కాగితాలకు పరిమితం చేశారని మండిపడ్డారు. చైర్మన్ ఉప్పల్ నర్సయ్య 4,997 షేర్లు, ఘన్‌శ్యాం సరోడె 5 వేల షేర్లు వారి పేర్లపై ఉంచుకున్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. రాయితీలు దండుకోవడంతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పార్క్ భూములపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు నిషేధిత భూములుగా పరిగణించడం జరిగిందని సమాచారం అందించినా.. ఉప్పల నర్సయ్య, ఘన్‌శ్యాం సరోడె దొంగచాటుగా 142 ఎకరాల భూమిని 2016లో వైఎఫ్‌డబ్ల్యూ సంస్థకు రూ.37.11 కోట్లకు విక్రయించారని ఆరోపించారు. అనంతరం వైఎఫ్‌డబ్ల్యూ విషయం తెలుసుకుని కోర్టును ఆశ్రయించిందని.. ఇదే క్రమంలో 2019లో అప్పటి సీఎం కేసీఆర్ బంధువైన మేచినేని రాజశేఖర్‌రావును రంగంలోకి దింపి రూ.23 కోట్లకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని.. కొలగోని రాజగోపాల్‌రెడ్డి పేరుపై 50 శాతం టెక్స్‌టైల్ పార్క్ షేర్లను బదిలీ చేయడం జరిగిందన్నారు. ఒక పథకం ప్రకారం సభ్యులను మోసం చేసేందుకు కుట్ర జరిగిందని వారు ఆదోళన వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా తమకు జరిగిన అన్యాయంపై ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో జనవరి 12, 2024న ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. మోసం చేసిన ఉప్పల నర్సయ్య, ఘన్‌శ్యాం సరోడెకు శిక్షపడేలా చేయాలని వారు కోరారు. అంతేకాకుండా సభ్యులకు టెక్స్‌టైల్ పార్కులో స్థలాలు కేటాయించి టెక్స్‌టైల్ రంగాన్ని ముందుకు సాగేలా చేయూత అందించాలని బాధితులు గజం శ్రీరాములు, చిలుక రవి, మామిడాల సురేంద్ర తదితరులు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## నిప్పుతో ఆడుకుంటే కాలిపోతరు

(మూడవ పేజీ తరువాయి)

అమెరికాపైనా చైనా కన్నేసిందనీ.. పనామా కాలువపై తన ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కృషి చేస్తోందని చెప్పారు. చైనా నుంచి ఆర్థిక, సైనిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న ఇండో పసిఫిక్ ప్రాంత మిత్రదేశాలను గాలికి వదిలేయబోమని.. ఆయా దేశాలు తమ రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని హెగ్సెత్ చెప్పారు. ఈ విషయంపైనే చైనా అమెరికాకు వార్నింగ్ ఇచ్చింది.

# మోడీ పాలనపై ప్రజలకు విశ్వాసం

(మూడవ పేజీ తరువాయి)

జి.కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పదాధికారుల సమావేశం సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రం 32 శాతం నిధులు ఇచ్చే వారనీ, ప్రస్తుతం ఆ నిధులను 42 శాతానికి పెంచడం జరిగిందన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌లోని ఉగ్రమూకలను ధ్వంసం చేశారనీ, అదే కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదుల చేతిలో వేల మంది భారత సైనికులు మరణించారని పేర్కొన్నారు. గత పదేండ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశాయన్నారు. సింగరేణికి రూ.42 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలనీ, బ్యాంకులు, సంస్థలకు రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందన్నారు. బీఆర్ఎస్ అప్పులు చేస్తే తామేం తక్కువ తినలేదంటూ కాంగ్రెస్ కూడా అప్పు చేసిందన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప రాష్ట్రంలో అభివృద్ధి లేదనీ, అందుకే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుతున్నారని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## 9 మందికి శౌర్య పతకాలు

**హైదరాబాద్, జూన్ 1:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేహౌండ్స్ కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు. ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ల్లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

# పార్టీ బలోపేతానికి ఐడియాలివ్వండి

(మూడవ పేజీ తరువాయి)

పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కొన్ని రోజులుగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం వరంగల్, నాగర్‌కర్నూలు జిల్లాల నేతలతో భేటీ అయ్యారు. అదే విధంగా మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎంపీ అభ్యర్థులతో సైతం సమావేశమై పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఆరాతీశారు. ఇదిలా ఉండగా, మంత్రి కొండా సురేఖ మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. జిల్లా నేతలు తనపై ఇచ్చిన ఫిర్యాదులపై ఆమె మీనాక్షికి వివరణ ఇచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి నిజానిజాలు తెలుసుకోవాలని కోరారు. మరోవైపు, జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించిన నేపథ్యంలో ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. అధిష్టానం అండలతో ఇటీవల ఎమ్మెల్సీ పదవి పొందిన విజయశాంతి సైతం మీనాక్షితో భేటీ అయ్యారు. 15 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో బీసీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని విజయశాంతి కోరారని సమాచారం. అలాగే, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సైతం మైనార్టీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని తన మనసులో మాటను బయటపెట్టినట్లు సమాచారం.

# ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించండి

(మూడవ పేజీ తరువాయి)

నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ ఓయూ జేఏసీ చైర్మన్, తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ డిక్లరేషన్ ప్రకారం.. ఉద్యమకారులకు 250 గజం స్థలం, ఉద్యమకారుల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారుడైన అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి ఇస్తే స్వాగతిస్తామన్నారు. వివేక్ కంటే.. అద్దంకి దయాకర్ బెటర్ ఆప్షన్ అని ఆయన అన్నారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం మాట్లాడుతూ.. రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం మాటాడుతూ.. ప్రతి ఉద్యమకారునికి రూ.25,000 పింఛన్, ఉద్యమకారుల అర్హతను బట్టి ఉద్యోగాలు కేటాయించాలని కోరారు. మాదిగలకు 2 మంత్రి పదవులు, తర్వాతే మాలలకు ఇవ్వాలని... చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల తరుపున అద్దంకి దయాకర్‌కి మంత్రి పదవి ఇవ్వాలన్నారు. ప్రభుత్వంలో మాదిగలకు కీలక పదవులు ఇవ్వాలని ఆయన కోరారు. బహుజన బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి తాను ముందుంటానని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించారని గజ్జెలకాంతం ప్రశంసించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథం రహీం స్టాలిన్,గుడిపల్లి రవి, డాక్టర్ మీసాల మల్లేశం, బోరెల్లి సురేష్,మహేష్, జనగాం దయాకర్, సురేష్, వెంకటేష్ గౌడ్, ప్రదీప్ పాల్గొన్నారు.

## 5న సిట్ విచారణకొస్తా!

(మూడవ పేజీ తరువాయి)

ఉంటున్న ఆయన సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు భారత్‌కు తిరిగి రానున్నారు. విచారణకు పూర్తిగా సహకరిస్తానని సర్వోన్నత న్యాయస్థానానికి ఆయన ఒక హామీపత్రం కూడా సమర్పించినట్లు సమాచారం. వన్ టైమ్ ఎంట్రీ పాస్ పోర్టు జారీ అయిన వెంటనే ఆయన భారత్‌కు బయలుదేరనున్నారు. పాస్ పోర్టు అందిన మూడు రోజుల్లోగా దేశానికి తిరిగి రావాలని సుప్రీంకోర్టు ఇటీవలే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరవుతున్నట్లు దర్యాప్తు బందానికి తెలియజేశారని తెలుస్తోంది.

# బంగ్లాదేశ్ నోట్లపై హిందూ ఆలయాలు

**ఢాకా, జూన్ 1:** బంగ్లాదేశ్ లోని యూనస్ ప్రభుత్వం మాజీ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ బొమ్మలున్న కరెన్సీ స్థానంలో కొత్త నోట్లను విడుదల చేసింది. ఆయన స్థానంలో హిందూ, బౌద్ధ ఆలయాల ఫొటోలను కరెన్సీ నోట్లపై ముద్రిస్తోంది. నిన్నటి నుంచే కొత్త నోట్ల జారీ మొదలైంది. 'కొత్త డిజైన్, సిరీస్ ప్రకారం.. కరెన్సీ నోట్లపై మానవ చిత్రాలుండవు. వీటికి బదులుగా ప్రకృతి చిత్రాలు, ప్రాచుర్యం పొందిన చారిత్రక ప్రదేశాలతో పాటు హిందూ, బౌద్ధ దేవాలయాల చిత్రాలుంటాయ'ని బంగ్లాదేశ్ బ్యాంక్ అధికార ప్రతినిధి వెల్లడించారు.

# మినిమమ్ బ్యాలెన్స్ పెనాల్టీ రద్దు

- **ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి ప్రభుత్వ రంగ బ్యాంకుగా రికార్డు**

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** కెనరా బ్యాంక్ తమ వినియోగదారులకు ఒక శుభవార్త అందించింది. సేవింగ్స్ ఖాతాల్లో కనీస నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) పాటించకపోతే విధించే జరిమానాను అధికారికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త నిబంధన జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నిర్ణయంతో, కెనరా బ్యాంక్లో ఎలాంటి పొదుపు ఖాతా కలిగిన వారైనా ఇకపై మినిమమ్ బ్యాలెన్స్ నిర్వహించనందుకు ఎటువంటి ఛార్జీలు లేదా జరిమానాలు చెల్లించాల్సిన అవసరం లేదు. అన్ని కేటగిరీల సేవింగ్స్ ఖాతాలకు ఈ కొత్త రూల్ వర్తిస్తుందని బ్యాంకు స్పష్టం చేసింది. ఈ మార్పుతో, దేశంలోని ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కనీస నిల్వ అవసరాన్ని పూర్తిగా తొలగించిన మొదటి బ్యాంకుగా కెనరా బ్యాంక్ నిలిచింది. అంటే, ఖాతాదారులు తమ సేవింగ్స్ ఖాతాలలో ఎటువంటి రుసుములు లేకుండా జీరో బ్యాలెన్స్ను కూడా కొనసాగించవచ్చు. ఈ చర్య వల్ల కోట్లాది మంది పొదుపు ఖాతాదారులకు ప్రయోజనం చేకూరుతుందని, పెనాల్టీల గురించి ఆందోళన చెందకుండా తమ ఖాతాలోని పూర్తి బ్యాలెన్సును లావాదేవీల కోసం స్వేచ్ఛగా ఉపయోగించుకోవడానికి వీలు కలుగుతుందని భావిస్తున్నారు. 'జూన్ 1 నుంచి, కెనరా బ్యాంక్ కనీస నిల్వ నిర్వహించనందుకు ఎటువంటి పెనాల్టీ విధించదు. ఇది సేవింగ్స్ ఖాతాదారులందరికీ వర్తిస్తుంది' అని బ్యాంక్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక ప్రకటనలో తెలిపింది. 'ఈ కొత్త విధానంతో, కెనరా బ్యాంక్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాదారులందరూ ఇప్పుడు అన్ని సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలకు సగటు నెలవారీ బ్యాలెన్సుకు సంబంధించిన పెనాల్టీలు లేదా రుసుముల నుంచి విముక్తి పొంది, నిజమైన 'మినిమమ్ లేని' సౌకర్యాన్ని ఆస్వాదిస్తారు' అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఛీ.. మీ బతుకు పాడుగానూ

- **జైల్లో ఉండగానే తండ్రైండ్రు...**
- **ఇదీ.. పాకిస్థాన్ పాపాల బ్రతుకు**
- **ఉగ్రవాది జకీర్ రెహమాన్ లఖ్వీ పాక్ జైల్లో ఉండగానే తండ్రి అయ్యాడన్న అసద్ అల్జీరియాలో.. పాక్ చేస్తున్న దురాగతాల్ని ఎండగట్టిన అసద్**

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** దాయాది దేశం పాకిస్థాన్ పాపాల బ్రతుకుని ప్రపంచ దేశాల ముందు నగ్నంగా నెలబెడుతున్నారు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ. ఆపరేషన్ సిందూర్ ఔట్ రీచ్లో భాగంగా భారత అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. టెర్రరిజాన్ని పాకిస్థాన్ ఎలా పెంచి పోషిస్తోందన్న విషయాల్ని ప్రపంచానికి తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ ఎంపీ బైజయంత్ పాండ నేతృత్వంలోని అసద్ టీం అల్జీరియా పర్యటనలో పాక్‌ను ఎండగట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదాన్ని పెంపొందించడంలో పాకిస్తాన్ చేస్తున్న నిర్వాకాలపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర విమర్శలు చేశారు. ఉగ్రవాద మూలాల గురించి అసద్ మాట్లాడుతూ, 'ఉగ్రవాదం రెండు విషయాలపై మనుగడ సాగిస్తుంది. అవి ఒకటి భావజాలం రెండు డబ్బు. ఈ విషయంలో పాకిస్థాన్ తనకు మతపరమైన అనుమతి ఉందని భావిస్తోంది. కాని ఇది పూర్తిగా తప్పు. ఇస్లాం ఏ వ్యక్తినీ చంపడానికి అనుమతించదు. దురదృష్టవశాత్తు అదే వారి సిద్ధాంతం' అని అసద్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడానికి ఇస్లామాబాద్ తీసుకుంటున్న కుతంత్రాలు దక్షిణాసియాలో అస్థిరతకు కారణమవుతున్నాయని అసద్ అన్నారు. అల్జీరియాలోని భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఒవైసీ పాకిస్థాన్ చేస్తున్న నీచపు పనుల్ని ఎండగట్టే ప్రయత్నం చేశారు. పాకిస్తాన్ జైల్లో ఉన్నప్పుడు ఒక ఉగ్రవాది తండ్రి అయ్యాడని అసద్ చెప్పారు. జైలులో ఉగ్రవాది జకీర్ రెహ్మాన్ లఖ్వీని పాకిస్తాన్ ప్రత్యేకంగా చూసుకుంటున్న తీరును హైదరాబాద్ ఎంపీ తీవ్రంగా విమర్శించారు. 'జకీర్ రెహమాన్ లఖ్వీ అనే ఒక ఉగ్రవాది ఉన్నాడు. ప్రపంచంలో ఏ దేశమూ ఉగ్రవాద ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉగ్రవాదిని (జైలు నుండి బయటకు రావడానికి)అనుమతించదు. కానీ అతను జైలులో ఉండగానే ఒక కొడుకుకు తండ్రి అయ్యాడు.' అని అసదుద్దీన్ తెలిపారు. పాకిస్తాన్‌ను తిరిగి ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్ట్‌లో ఉంచితేనే ప్రపంచానికి శాంతి చేకూరుతుందని ఎంపీ అసద్ తేల్చి చెప్పారు. గ్రే లిస్ట్ లోకి పాకిస్తాన్‌ను తిరిగి తీసుకురావడంలో భారతదేశానికి సహాయం చేయాలని అసదుద్దీన్ ఒవైసీ అల్జీరియాను కోరారు. 2018లో పాక్‌ను తిరిగి గ్రే లిస్ట్‌లోకి తెచ్చిన తర్వాత భారతదేశంలో ఉగ్రవాదం తగ్గుదల చూశామని అసద్ అన్నారు.




# జ్యోతి టూర్‌కు సీఎం అల్లుడి స్పాన్సర్

- **కేరళ బీజేపీ నాయకుడు సురేంద్రన్ ఆరోపణలు**

**తిరువనంత పురం, జూన్ 2:** పాకిస్తాన్ నిఘా సంస్థలకు భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్టయిన సంగతి తెలిసిందే. ఆమె కేరళ పర్యటనపై ఆ రాష్ట్ర బీజేపీమాజీ అధ్యక్షుడు కె.సురేంద్రన్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ నేతృత్వంలో ఆమె పర్యటనకు టూరిజం డిపార్ట్మెంట్ స్పాన్సర్ చేసిందని చెప్పారు. రియాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు అల్లుడు. 'పినరయి విజయన్ అల్లుడు రియాస్ నేతృత్వంలోని కేరళ పర్యాటక శాఖ పాక్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కన్నూర్ టూర్ కు స్పాన్సర్ చేసింద'ని సురేంద్రన్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



## డాల్లస్‌లో కేటీఆర్..
# బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

- **అమెరికాలోని డాల్లస్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబురాలు**

**హైదరాబాద్, మనం ప్రతినిధి:** అమెరికాలోని డాల్లస్‌లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబురాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వైదికైన డాక్టర్ పెప్పర్ ఎరినా ప్రాంగణం గులాబీమయమైంది. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఒకవైపు బీఆర్ఎస్ రజతోత్సవాలు, మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సంబురంగా జరుపుకోనున్నారు. ఆయా వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా తన రెండు రోజుల లండన్ పర్యటనను ముగించుకున్న కేటీఆర్.. బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొనేందుకు న్యూజెర్సీ, డెలావేర్, హోస్టన్, టెక్సాస్, కొలంబస్, ఆస్టిన్, ఫ్లోరిడా, శాన్ఫ్రాన్సిస్కో, లాస్ఏంజెల్స్, అష్బర్న్, చికాగో, కెంటకీ తదితర నగరాల నుంచి తెలంగాణవాదులు పెద్ద ఎత్తున డాల్లస్ చేరుకున్నారు. వీరితోపాటు బ్రిటన్, కెనడా, గల్ఫ్ తదితర దేశాల నుంచీ సైతం బీఆర్ఎస్ ఎన్నారై సెల్ ప్రతినిధులు తరలిరానున్నారు. బీఆర్ఎస్ ఎన్నారై విభాగంతోపాటు రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎన్నారైలు, తానా, ఆటా సంస్థల ప్రతినిధులు వేడుకలకు హాజరయ్యేందుకు ఇప్పటికే సంసిద్ధతను ప్రకటించారు. ఈ నేపథ్యంలో సభకు ఏ రాజకీయ పార్టీతోసంబంధంలేని తెలుగువాళ్లు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. ఆహ్వానితులకు, వేడుకల్లో భాగస్వాములకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

**మళ్లీ రగిలిన ఉద్యమస్ఫూర్తి**

యూఎస్ఏలోని వివిధ రాష్ట్రాలు, నగరాల్లో మరోసారి తెలంగాణ ఉద్యమస్ఫూర్తి తొణకిసలాడుతున్నది. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ అధినేత కేసీఆర్‌తో మమేకమై ప్రత్యేక రాష్ట్రం కోసం యూఎస్ఏలో పునరావిష్కరణ అవుతున్నది.

# అనుమతులతోనే మట్టి తవ్వకాలు

- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- బిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాదారులు
- త్వరలో వారి భండారం బయట పెడుతాం
- కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి



సిద్దిపేట, జూన్ 01, మనం న్యూస్ ప్రతినిధి: అన్ని అనుమతులతోనే గణపతి కుంట మట్టి తవ్వకాలు చేపట్టడం జరిగిందని, ఎక్కడా అవినీతికి తావివ్వకుండా వార్డు ప్రజల కోరిక మేరకే మట్టి తవ్వకాలను చేపట్టడం జరుగుతుందని, కాంగ్రెస్ కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చి రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేటలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా నాయకులు మాత్రం వారే ఉన్నారని, వారి కను సన్నలలోనే అన్ని పనులు జరిగాయని, దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఇప్పుడు మాత్రం గణపతి కుంట ఆక్రమణకు గురైందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ బల్దియాలో మాత్రం బిఆర్ఎస్, స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీకే చెందిన వాడని, మరి నిధులు ఎవరు తేవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అది చూసి ఓర్వలేక గ్రామీణ ప్రాంతంలోని బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. సిద్దిపేటలో ప్రారంభించిన మొదటి పని గణపతి కుంటకు కూడా అడ్డు పడడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆక్రమణలకు, కబ్జాలకు అలవాటు పడిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు పని జరగకపోవడంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారన్నారు. ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో సిద్దిపేటలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మట్టి తవ్వకం, అధికారుల పరిశీలనలో మాత్రమే జరుగుతుందని, ఎక్కడా అవినీతికి తావు ఉండదన్నారు. గణపతి కుంట బఫర్ జోన్ లో అక్రమంగా సుడా, మున్సిపల్ అనుమతులు తీసుకువచ్చి ప్లాట్లను చేసి విక్రయించడంలో ఎంత మంది నాయకుల హస్తం ఉందని ప్రశ్నించారు. అతి త్వరలో వారి భండారాన్ని బయటపెడుతామని హెచ్చరించారు. ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్ ఇచ్చిన ఘనత కేవలం సిద్దిపేట నాయకులకే చెందుతుందన్నారు. నాళాలను, కుంటలను కబ్జా చేసి సిద్దిపేటను భ్రష్టు పట్టించిన ఘనత బిఆర్ఎస్ నాయకులదే అన్నారు. నాయకులు సదాశివరెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో హరీష్ రావు, మున్సిపల్ చైర్మన్ లు కలిసి చేయలేని పనిని కేవలం ఒక్క సంవత్సరంలోనే చేసి చూపించడం జరిగిందన్నారు. నాళాల కబ్జాలతో భవిష్యత్ తరాలకు వచ్చే నష్టాన్ని చూడకుండా వారి స్వార్థానికి కబ్జాలకు గురి చేయడం జరిగిందన్నారు. మాజీ సర్వీస్ మెన్ స్థలాన్ని కబ్జా చేసిన వారెవరో తెలియదా... త్వరలోనే ఫాదర్ గిఫ్ట్ గా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, మంద పాండు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గణపతి కుంట మట్టి తరలింపు



- కాంగ్రెస్ నాయకుల ఆగడాలను అడ్డుకుంటాం
- బిఆర్ఎస్ కౌన్సిలర్ల ఆగ్రహం

సిద్దిపేట, జూన్ 01, మనం న్యూస్ ప్రతినిధి: అభివృద్ధి పేరు చెప్పుకొని గణపతి కుంట మట్టిని రైతుల పేరు చెప్పి ఇతరులకు అమ్ముకోవడం పట్ల బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను రక్షించే అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ చేసి బాధ్యులపై వెంటనే పోలీస్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ టికెట్ పై గెలిచిన కౌన్సిలర్లు పార్టీ మారి కాంగ్రెస్ లోకి చేరి ఇప్పుడు ఇష్టారీతిన మాట్లాడడం తగదన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు మానుకొని సిద్దిపేట అభివృద్ధికి కాంగ్రెస్ కౌన్సిలర్లు నిధులు తేవాలన్నారు. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటకు ఇచ్చే నిధులేంటో ప్రజలకు తెలపాలన్నారు. క్రీడాకారులు ఆడుకునే క్రికెట్ స్టేడియాన్ని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కెమ్మసారం ప్రవీణ్, ఎడ్ల అరవింద్ రెడ్డి, సద్ది నాగరాజు, నాగరాజు రెడ్డి, అరవింద్, సుందర్, మల్లికార్జున్, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి వ్యవసాయం కోసం కృషి చేయాలి

### వ్యవసాయ శాస్త్ర వేత్తలు శివరామన్, శాలిని, శ్రీనివాస్, పిసి మీనా



తొగుట, జూన్ 01, మనం న్యూస్: లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పిసి మీనా, శివ రామన్, రమేష్ నాయక్, శాలిని, శ్రీనివాస్ లు పేర్కొన్నారు. వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో వారు రైతులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉమ్మడి లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయంలో రోజు రోజుకు వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులకు మెలుకువలు అందించి వ్యవసాయ అభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. పీఎం.కిసాన్ సైట్ రైతుల మొబైల్ నెంబర్ ఆడ్ చేసుకోవడం ద్వారా వారం రోజుల పాటు వాతావరణ పరిస్థితులు ముందుగానే తెలుసుకోవడం జరుగుతుందన్నారు. హరిత విప్లవం మూలంగా రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడటం అలవాటు కావడంతో భూసారం దెబ్బతినడంతో పాటు రోగాల బారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. సాంప్రదాయ వరి, పత్తి, మొక్కజొన్న స్థానంలో వాణిజ్య పంటలు సాగుచేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి మోహన్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు భూసార పరీక్షలు చేసుకోవాలని, తద్వారా పోషక లోపాలను సరిచేసుకుంటే మెరుగైన దిగుబడులు సాధించికోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలకు వారు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి, ఏఇఓ సాయి కుమార్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా పథకాలను అందజేయాలి

- ఇందిరమ్మ ఇండ్లు,బీరాజీవ్ యువ వికాసం పథకాల్లో అర్హులకు ఇవ్వాలి
- సిపిఎం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి నాయకుడు గుగులోతు శివరాజ్



హుస్నాబాద్, జూన్ 1,(మనం న్యూస్): రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేయాలని సిపిఎం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి నాయకుడు గుగులోతు శివరాజ్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, కొత్త రేషన్ కార్డులను అందరికీ వర్తింప చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తల పేర్లను ఎంపిక చేస్తున్నారని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అట్టడుగున ఉన్న పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకానికి రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. వారందరికీ యూనిట్లను ఇవ్వాలన్నారు. ఈ పథకంలోనూ అధికార పార్టీ కాంగ్రెస్ కు చెందిన కార్యకర్తలు, నాయకుల పేర్లను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. అర్హులైన నిరుద్యోగ యువతను పక్కన పెట్టడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకం ప్రారంభానికి ఒక మాట తర్వాత ఒక మాట మాట్లాడుతూ పథకాల్లో స్పష్టత లేకుండా గందరగోళం సృష్టించి నిరుద్యోగులకు బ్యాంకులో తోటి లింకు పెట్టి సిబిల్ స్కోర్ ఉంటేనే ఇస్తామని మీద షరతులు పెట్టి నిరుద్యోగ యువతను మోసం చేస్తుందన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా అర్హులైన నిరుద్యోగ యువత అందరికీ రాజీవ్ యువ వికాసం పథకాన్ని వర్తింపజేసి యూనిట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల జాబితాను అధికారులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పేదలకు, నిరుద్యోగులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు వర్తింప చేసే విధంగా ఉన్నాయని ఆ విధంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఆశ చూపి మభ్యపెట్టకుండా అర్హులైన పేదవారందరికీ ముందుగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,రాజీవ్ యువ వికాసం యూనిట్లను అందించి పేదల అదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ లబ్ధిదారుల ఎంపికలో అవినీతికి తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పేద ప్రజల పక్షాన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గుగులోతు రాజు నాయక్, భూక్య భాస్కర్, జి. రాజులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి పదవి విరమణ



- సన్మానించిన మల్లన్న ఆలయ అర్చక బందం

కొమురవెల్లి, జూన్ 01, మనం న్యూస్: లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నాచారం కార్యనిర్వాహణ అధికారి విశ్వనాథ్ శర్మ పదవి విరమణ సందర్భంగా ఆదివారం రోజు మల్లికార్జున స్వామి వారి దేవాలయ అర్చక బందం సన్మానించారు. సుమారు 30 సంవత్సరాలు కాల పరిమితి దేవాదాయ వివిధ శాఖలలో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొంది దేవాలయ అభివద్ధికి తోడ్పడుతూ తోటి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తూ అందరివాడుగా పేరు తెచ్చుకొని అందరి మనసులు గెలిచిన విశ్వనాథ్ శర్మ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి వారి దేవాలయం అర్చక సంఘం తరఫున శాలువాతో సత్కరించి మల్లన్న చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, బసవేశ్వర్, రేవన, సిద్దేశ్వర, లింగ వీరేశ్వర్, విశ్వనాథ్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



- దుబ్బాక నియోజకవర్గం సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

దౌల్తాబాద్, జూన్ 01, మనం న్యూస్: ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులను దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కానుగుల మల్లేశం తండ్రి కానుగుల రాజయ్య అనారోగ్య కారణంగా మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్మర వెంకట్రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ సింహాచలం బాబు, వార్డు సభ్యులు కానుగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- రైతులను మోసం చేయాలని చూస్తే కేసులు తప్పవు
- పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ



సిద్దిపేట అర్బన్, జూన్ 01, మనం న్యూస్: ఎరువుల దుకాణ నిర్వాహకులు డబ్బు మీద ఆశతో ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధిపేట పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ హెచ్చరించారు. పలు కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీస్టిక్లింగ్ చేసి కొత్త విత్తనాల పేరుతో రైతులకు అమ్మడం, వాటిని కొన్న రైతులకు సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారన్నారు. నకిలీ, కల్తీ విత్తనాలు ఎవరైనా అమ్మాలని చూసినా, రైతులను మోసం చేయాలని చూసినట్లయితే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గో డౌన్లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి అనుమానం వచ్చిన విత్తనాలను పరీక్షలకు పంపించడం జరుగుతుందన్నారు. ఎవరైనా రైతులను మోసం చేసినట్లుగా గుర్తించినట్లయితే వారిపై కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుండి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించినా వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్కోర్స్ పోలీస్ అధికారులు 87126 67445 నెంబర్లకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నంగునూరు, జూన్ 01, మనం న్యూస్: మండల కేంద్రమైన నంగునూరులోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. మూడు దశాబ్దాల కిందట ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు 32 ఏళ్ల తరువాత కలుసుకుని భావోద్వేగాలకు గురయ్యారు. ఒకరిని ఒకరు ఆత్మీయంగా అలకరించుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని పాఠశాల నాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. వాసరి యాదమల్లు, మయోజు చక్రపాణి, కోల శ్రీనివాస్, తిప్పని రజనీకర్, అప్పిస నర్సిములు, కోల నర్సిములు, ఖుదిసియా బేగం, రమాదేవి. రాజేశ్వర్, రవీందర్ రెడ్డి, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



- మల్లన్నను దర్శించుకున్న అందెశ్రీ

కొమురవెల్లి, జూన్ 01, మనం న్యూస్: కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఆదివారం సందర్భంగా కవి గాయకులు అందెశ్రీ మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి విచ్చేసిన అందెశ్రీకి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఆదివారం సందర్భంగా మల్లన్న ఆలయానికి భక్తుల సందడి ఏర్పడ్డది. పాఠశాలలకు సెలవులు ఉండటంతో భక్తులు తమ కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొని మల్లన్నను దర్శించుకోని తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది తగు ఏర్పాట్లు నిర్వహించారు.

## ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికైన పోలీసులు

సిద్దిపేట రూరల్, జూన్ 01, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించిన వారికి పతకాలను ప్రకటించింది. అందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలోని చేర్యాలకు చెందిన శ్రీను, మహిళా పోలీస్ అధికారిని దుర్గ, సిద్దిపేట ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ. రఘు, సిసి, ఆర్.బి. హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ మిస్బావుద్దీన్ లు ఉత్తమ సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ వారికి శుభాకాంక్షలు తెలిపారు. వీరు నేడు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోనున్నారు.



# అనుమానంతో భార్యను చంపిన భర్త



కొండపాక, జూన్ 01, మనం న్యూస్: అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భార్యను భర్త పారతో తలపై కొట్టి హతమార్చిన సంఘటన కొండపాకలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కుకునూరు పల్లి పోలీసులు, బాధితులు అందించిన సమాచారం మేరకు కొండపాక గ్రామానికి చెందిన పొన్నాల మల్లేశం (49) అనే వ్యక్తికి సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన యశోదతో 2003 సంవత్సరంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. గత ఆరు నెలల నుంచి మల్లేశం భార్య యశోదతో గొడవ పడుతూ కొడుతుండేవాడు. అప్పుడప్పుడు ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చేవాడు. ఇంట్లో పదేపదే గొడవ పడుతుండడంతో కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు నచ్చ చెప్పినప్పటికీ అలాగే వ్యవహరించాడు. ప్రతి చిన్న విషయానికి గొడవపడి కొట్టేవాడు. భార్యతో గొడవపడి వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఆయన శనివారం తిరిగి గ్రామానికి చేరుకొని ఇంటికి వచ్చాడు. యశోద (45) గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలోని హాస్టల్లో పనిచేస్తుంది. మధ్యాహ్నం పని ముగించుకొని ఇంటికి వచ్చింది. ఇంటికి వచ్చిన యశోదతో ఏమీ మాట్లాడకుండా మల్లేశం బయటకు వెళ్లిపోయాడు. బయటకు వెళుతున్న మల్లేషమును భార్య యశోద, కూతురు అనూషలు వెళ్లి బయట బయట ఎందుకు తిరుగుతున్నావు, ఎక్కడికి వెళ్తున్నావు అని అడ్డుకొని ఇంటికి రమ్మని పిలిచారు. దాంతో ఆయన తిట్టుకుంటూ ముందుకు వెళ్లి ఇంటి ముందు గల పార తీసుకొని యశోద తలపై కొట్టాడు. దాంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించాలని వైద్యులు సూచించారు. అక్కడ నుండి సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలు సోదరుడు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్‌కు 50% రాయితీ



- హార్టికల్చర్ ద్వారా దరఖాస్తు చేయాలన్న మంత్రి

దమ్మపేట, జూన్ 1(మనం న్యూస్)ః దమ్మపేట మండలానికి చెందిన పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గడల కోసం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేస్తే 50 శాతం రాయితీపై గడలు(పామాయిల్ ఫైబర్ హార్వెస్టర్స్) అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ ఛైర్మన్, కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, మన్యం అప్పారావు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం... రైతన్నకు నేస్తం

మహబూబాబాద్, జూన్ 1 (మనం ప్రతినిధి)ః ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయబోతున్నామని డాక్టర్ ఎస్. మాలతి, కార్యక్రమ సమన్వయకర్త, కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల మరియు విజయ నిర్మల, జిల్లా వ్యవసాయ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని గ్రామంలో తోటి రైతులకి అందజేయాలి. ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మన జిల్లా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఇతర అతిథుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

## జూన్ 2న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకలు నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, జూన్ 1(మనం న్యూస్)ః జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4.00 గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజకవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆయా నియోజక వర్గంలో సాయంత్రం 4.00గంటలకు నిర్వహించే వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- తల్లిదండ్రుల్లారా ఒక్కసారి ఆలోచించండి
- అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన
- యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి



కురవి, జూన్ 1 (మనం న్యూస్)ః విద్యార్థుల తల్లిదండ్రుల్లారా ఒక్కసారి ఆలోచించండి ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మొగిలిచర్ల కంచర్ల గడెం రాజోలు గ్రామాలతోపాటు వివిధ తండాలలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి నాణ్యమైన విద్యను అందిద్దామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ మురళీకృష్ణ, ఎస్ కే యాకూబ్, లతో కలిసి జీపు జాత ద్వారా ప్రచారం చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు భారం ఎక్కువగా ఉంటుందని ఆ భారాన్ని తగ్గించుకొని ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు మీడియం కూడా ఉంటుందని ఆయన అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ద్వారా గ్రామాలలోని తండాలలోని విద్యార్థినీ విద్యార్థులను ఎక్కువ మందిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఆ సంఘం కృషి చేస్తుందని అన్నారు. మన ఊరు మనబడి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలకు ప్రాథమిక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పనలకు కృషి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎనలేని వసతులు కల్పిస్తుందని మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు, ఉచితంగా అందించడంతోపాటు ఫీజులు లేకుండా నాణ్యమైన విద్య అందించబడుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో టెన్త్ ఇంటర్ డిగ్రీ చదివిన వాళ్లే ఉపాధ్యాయులుగా చలామణి అవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఏ బీఈడి ఎంఎస్సీ బీఈడీ హిందీ పండితులు తెలుగు పండితులు సైన్స్ టీచర్లు మాథ్స్ టీచర్లు అందరూ పోస్ట్ గ్రాడ్యుయేట్లే ఉంటారని వారి అనుభవం ని రంగరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేసేందుకు యూటీఎఫ్ సంఘం ప్రయత్నిస్తుందని అన్నారు. 24 25 సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులే రాష్ట్రస్థాయి స్కూలు ప్రథమ స్థాయి లో నూటికి నూరు శాతం పాస్ అయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన గదులు విద్యార్థులకు స్వేచ్ఛ భావాలు కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు కంప్యూటర్ క్లాసులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి మంజుల, మండల ప్రధాన కార్యదర్శి ఏం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పి లక్ష్మయ్య, బి బాబు, ఏ రమ్య, ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు, మహేష్, బిక్షపతి, తరుణ్., సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా, జూన్ 01 (మనం న్యూస్): పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండకూడిమ గ్రామానికి చెందిన 23 మంది ఇందిరమ్మ ఇండ్ల కు సెలెక్ట్ అయిన లబ్ధిదారులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాందాస్ నాయక్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జైపాల్, పమ్మి అశోక్ ,కొండకూడిమ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని అశోక్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత, కరుణ, అచ్చాలు, దారెల్లి అశోక్, నూకల రామారావు, దారా జాకోబ్, రామకృష్ణ, కష్టాల రజిని పాల్గొన్నారు.

## ముస్తాబైన అమరవీరుల స్థూపం



గార్ల, జూన్ 1(మనం న్యూస్): జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్మించిన తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపానికి ఆదివారం రంగులు వేయించి ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు విశ్వ జంపాల, గిన్నారాపు మురళీ, వజ్రం నాగేశ్వరరావు, ఎట్టి రాం దొర, బాలాజీ నాయక్, దికొండ రాము, వల్లపూ దాసు వెంకటేశ్వర్లు, కొమర్రాజు జగదీష్ తదితరులు ఉన్నారు.

## నారాయణ్ పూర్ లో పది ఐఈడిల నిర్వీర్యం



చర్ల, జూన్ 1 (మనం న్యూస్) : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నారాయణ్ పూర్ జిల్లా కోహ్కామెట పోలీస్ స్టేషన్ పరిదిలోని కుతుల్ గ్రామ సమీపంలోని ఖోడ్చర్ - గుర్మా అటవీప్రాంతంలోని రహదారిపై ఒకొక్కటి ఐదు కేజీల బరువు గల పది ఐఈడిలను భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చారు. పది మందుపాతరలను బాంబు నిర్వీర్య బృందం వెలుపలికి తీసి పేల్చివేసారు. ఖోడ్వర్ - గుర్మా అటవీప్రాంతంలో మావోయిస్టుల కోసం ఐటిబిటి 41వ బెటాలియన్ కూంబింగ్ నిర్వహిస్తుండగా బాంబు స్క్వాడ్ బృందం వీటిని గుర్తించాయి. గతంలో సైతం ఈ ప్రాంతంలో పలుమార్లు ఐఈడిలు పేలడంతో ఆదివాసీలు, అడవి జంతువులు, పశువులు మరణించడం, గాయపడటం వంటి సంఘటనలు జరిగాయని నారాయణ్ పూర్ జిల్లా ఎస్ పి ప్రభాత్ కుమార్ వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 33 ఐఈడిలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఐఈడిలను గుర్తిస్తే తక్షణె తమకు సమాచారం అందించాలని కోరారు. ఇలా చేస్తే మనుషుల ప్రాణాలతో పాటు జంతువులు, పశువులను రక్షించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో పాటు రూ. 5 వేల నగదు బహుమతిగా అందచేస్తామని వెల్లడించారు.

## ఐలయ్యకు కళా రత్న అవార్డు



ఖమ్మం రూరల్, జూన్ 1(మనం న్యూస్) ః ఖమ్మం రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత పంజాల ఐలయ్యకు హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళారత్న అవార్డును అందజేశారు. ఆదివారం హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ డైరెక్టర్ శిరీష రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పోలీసు ఉన్నతాధికారి రామ్ దాస్ తేజావత్ నాయక్, హెల్త్ అడ్వైజర్ అను ప్రసాద్, సినీ నటుడు పృధ్వి రాజు, సినీ ఆర్టిస్ట్ సునీత, ప్రేమ్ ప్రసాద్ సీరియల్ ఆర్టిస్ట్ నైనా రుద్ర శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా ఐలయ్య కళారత్న అవార్డును అందుకున్నారు. కళలు సాహిత్య సేవలో రాణిస్తున్న ఐలయ్యకు కళారత్న పురస్కారం రావడం పట్ల పలువురు కళాకారులు, సాహిత్య వేత్తలు అభినందలు వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం ఏరియా జికేఓసిలో వన మహోత్సవం

- సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం





కొత్తగూడెం, జూన్ 1(మనం న్యూస్)ః సింగరేణి వ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏరియా లోని జికేఓసిలో గల డంప్ యార్డ్ పై వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) పాల్గొన్నారు.ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వారికి పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ మొక్కలు నాటడంలో ముందు వరుసలో ఉంటుందని బొగ్గు ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ తప్పక మొక్కలు/చెట్లను నాటాలని అలాగే చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల వారికి కూడా మొక్కలను నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వారు ఇప్పటివరకు 19,000 పైచిలుకు మొక్కలను నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో 300 మొక్కలను నాటుతానని తెలియజేశారు.ప్రతి ఉద్యోగి మొక్కను నాటడం బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన వాతావరణ సమతుల్యమై ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ వనమహోత్సవములో భాగంగా కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5లక్షల మొక్కలు నాటాడానికి ప్రణాళికలు చేస్తున్నామని, దానిలో భాగముగా ఈ రోజు ఓసి నందు 01 హెక్టార్లలో దాదాపు 500 మొక్కల మొక్కలను నాటడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్ నూతనంగా ప్రారంభించిన జల సింధువు- నీటి బిందువు కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు ఎనిమిది కుంట చెరువులను తీయాలని నిర్దేశించారు, అందులో భాగంగా ఆ నిర్మాణ పనులు అన్ని పూర్తయ్యాయని జిఎం తెలియజేశారు, జీకే ఓసి లోని నిర్మించిన కుంటచెరువుని చైర్మన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అన్ ప్లానింగ్ అండ్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్రీ అండ్ ఎన్విరాన్మెంట్ అడ్వైజర్ మోహన్ చంద్ర పర్గిన్, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓ సి ఎం.రమేష్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జే గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం వి నరసింహారావు, ఎస్ఓ టు జిఎం జివి కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి.సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జికేఓసి మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, జికేఓసి ఓసి అధికారులు, ఇతర నాయకులు , సూప్వసర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్పిసి సిబ్బంది మరియు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట, జూన్ 1(మనంన్యూస్)ః అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రతి రోజు ఉదయం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన నిర్వహిస్తున్నన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమం వ్యక్తిగత సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రజా సమస్యలపై అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.

## పోలీసు శాఖలో ఉత్తమ సేవలు...



కరీంనగర్, జూన్ 1 ( మనం ప్రతినిధి)ః పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించిన పోలీస్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే శౌర్య, మహోన్నత, ఉత్తమసేవ, కఠిన సేవా పతకాల్లో భాగంగా కరీంనగర్ పోలీసు కమిషనరేట్ లో పని చేస్తున్న పలువురు అధికారులు ఉత్తమ సేవా పతకాలకు ఎంపికయ్యారు. ఉన్నతాధికారులు ఈ మేరకు ఆదివారం దానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్ . శ్రీనివాస్, ఎస్సై సిఎస్బి , కరీంనగర్. సిహెచ్. రాజన్న, ఏఎస్ఐ 585, ట్రాఫిక్ పిఎస్, కరీంనగర్.ఎన్ . భాస్కరా చారి, ఏఎస్ఐ 1451, ఐఐ-టౌన్ పిఎస్ కరీంనగర్.డి . శ్రీనివాస్, ఏఎస్ఐ 111, ట్రాఫిక్ పిఎస్ , కరీంనగర్. సయ్యద్ అమ్జద్, ఏఎస్ఐ 1468, రూరల్ పిఎస్ , కరీంనగర్.వి.తిరుపతి, ఏఎస్ఐ 1499, చిగురుమామిడి పిఎస్ , కరీంనగర్, పి. రవి, ఏఎస్ఐ 1852, వీణవంక పిఎస్, కరీంనగర్. ఎండి. అబ్దుల్ ఖుద్దూస్, ఏ ఆర్ ఎస్ ఐ , కరీంనగర్ వి . రాజయ్య, హెడ్ కానిస్టేబుల్ 334, టూ టౌన్ పిఎస్ , కరీంనగర్.బి.విజయ సాగర్, హెడ్ కానిస్టేబుల్ 2285, టాస్కోర్స్, కరీంనగర్‌లు అందుకున్నారు. జి. రామి రెడ్డి, ఎస్త్సై , పి సి ఆర్ , కరీంనగర్. ఆర్. రవీందర్ రెడ్డి, ఏఎస్ఐ 289, ఎల్ఎండి కాలనీ పిఎస్ , కరీంనగర్.ఎండి . మోయిద్ అలీ, ఏఎస్ఐ 1401, త్రీ -టౌన్ పిఎస్ , కరీంనగర్.ఎమ్. కాంతయ్య ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్.కె .రామచంద్ర రెడ్డి, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్.ఎండి . కదీర్, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్.సిహెచ్ . శ్రీనివాస్, ఏఎస్ఐ 1442, ఉమెన్స్ పిఎస్ కరీంనగర్.ఎండి . ఇక్బాల్, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్.ఏ . శంకరయ్య, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్.ఏం. సుధాకర్, ఏఎస్ఐ 450, కేశవపట్నం పిఎస్ , కరీంనగర్.ఏం. యాదగిరి, ఏఎస్ఐ 1523, త్రీ-టౌన్ పిఎస్, కరీంనగర్.ఎండి. నజీముద్దీన్, ఏ ఎస్ ఐ 1490, వన్ -టౌన్ పిఎస్, కరీంనగర్.పి. లక్ష్మీనారాయణ, ఏఎస్ఐ 1792, గన్నేరువరం పిఎస్, కరీంనగర్.పి. రాజి రెడ్డి, ఏ ఆర్ ఎస్ ఐ, కారు, కరీంనగర్.ఏం. సత్తయ్య, ఏఎస్ఐ 1939, రామడుగు పిఎస్ , ఏ టి టి డి . సి ఎం ఎస్, కరీంనగర్. ఏం. రాయ్ బోస్, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్, పి. రాంప్రసాద్, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్. ఎండి. బాషు, ఏ ఆర్ ఎస్ ఐ, కారు, కరీంనగర్. ఎన్. శ్రీనివాసా చారి, ఏ ఆర్ ఎస్ ఐ , కారు, కరీంనగర్.ఎండి . ఖాజా పాషా, హెచ్ సి 1655, టు-టౌన్ పిఎస్, కరీంనగర్.ఏ. రవీందర్, హెచ్ సి 1890, సి టి సి, కరీంనగర్.ఎ. రేణుకానందం, హెచ్ సి 1940, రూరల్ పిఎస్, కరీంనగర్.డి. మల్లేశం, హెచ్ సి 1865, ఉమెన్స్ పిఎస్, కరీంనగర్.వి. బాలరాజు, ఏ ఆర్ హెచ్ సి 81, కారు, కరీంనగర్.వి. మల్లా రెడ్డి, హెచ్ సి 1735, సి ఎస్ బి, కరీంనగర్.కె. కరుణాకర్, హెచ్ సి 364, వన్ -టౌన్ పిఎస్, కరీంనగర్.పి. శ్రీనివాస్, హెచ్ సి 1540, వీణవంక పిఎస్, కరీంనగర్.ఎండి . బాగ్దాద్, హెచ్సి 502, మానకొండూర్ పిఎస్, కరీంనగర్.బి. గౌరయ్య, హెచ్ సి 1577, సైదాపూర్ పిఎస్ కరీంనగర్. ఆర్. మొగిలయ్య, హెచ్ సి 717, మానకొండూర్ పిఎస్, కరీంనగర్.ఎన్. సంపత్, హెచ్ సి 1578, సైదాపూర్ పిఎస్, కరీంనగర్.సయ్యద్ గయాజుద్దీన్, హెచ్ సి 516, ట్రాఫిక్ పిఎస్, కరీంనగర్. ఈ. వేణు, హెచ్ సి 1589, కెసిఆర్ , కరీంనగర్. డి. రవీందర్, హెచ్సి 817, టాస్కోర్స్, కరీంనగర్. ఏం. స్వామి రావు, హెచ్ సి 2088, ట్రాఫిక్ పిఎస్ కరీంనగర్. పోలీసు శాఖలో నిస్వార్థ సేవలు అందించిన ఈ అధికారులకు అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని పోలీసు కమీషనర్ తెలిపారు. పతకాలకు ఎంపికైన అధికారులను పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# రాజన్న కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు, చికిత్సలు
- జీవాలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి ఇచ్చేలా ప్రణాళిక
- 32 మందికి ఒక్కొక్కరికి రెండు చొప్పున 64 కోడెల పంపిణీ
- కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్





రాజన్న సిరిసిల్ల జూన్ 1(మనం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణ సక్రమంగా చూడాలని తెలిపారు. కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. వేములవాడ పరిధిలోని తిప్పాపూర్‌లో ఉన్న వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 32 జతల కోడె పిల్లలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో మొత్తం పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. కోడి పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటి నిర్వహణ తదితర అంశాల్లో ఏమైనా పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోశాల ఆవరణలో లోతుగా ఉన్న స్థలంలో మట్టిని పోయిస్తూ చదును చేస్తున్నామని తెలిపారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వాటిని అందిస్తున్నామని వివరించారు. పశువైద్యాధికారుల బృందంతో జీవాలకు వైద్యం అందిస్తూ పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు హాజరైన ఆర్డీఓ రాధాభాయి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఈఓ వినోద్ రెడ్డి, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తదితరులు ఉన్నారు.

# ఆర్జీ–3, ఏ.పి.ఏ ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే....



రామగిరి, జూన్ 01 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగినదని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి-2 నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వేముల అశోక్, ఎఎల్ పి నుండి డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్.కె.హుస్సేన్ షరీఫ్ లు ఎంపికయ్యారని. వీరిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి-1నుండి ఇపి ఆపరేటర్ తాటికొండ శ్రీనివాస్, ఏఎల్ పి గని నుండి మల్టీ జాబ్ వర్కర్ యం. వెంకటేశ్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

# మాదిగలకు మరో మంత్రి పదవి ఇవ్వాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ డిమాండ్**

**ఎంఆర్‌పిఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు డా. మల్లె పోగు శ్రీనివాస్**



మహబూబ్ నగర్ టౌన్, 30మే, (మనం న్యూస్): మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ మల్లెపోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేశామని ఆయన తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో దళితుల లో నూటికి 70 శాతం ఉన్న మాదిగలుఉన్నారు. జనాభా ధమాషా ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలకు మరొక మంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ మల్లెపోగు శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైనప్పటి నుంచి ఎమ్మెల్యే గా, మంత్రి గా, ఉప ముఖ్యమంత్రిగా అనేక పదవులు పొంది మాదిగ జాతి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగింది.

మాదిగలకు సంక్షేమం కోసం గాని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ సాధనలో కీలక పాత్ర పోషించిన దామోదర్ రాజనర్సింహ పై కొందరు ఎమ్మెల్యే అవాకులు చివాకులు మాట్లాడుతున్నారు. ఖబర్దార్ ఎమ్మెల్యేలారా. దామోదర రాజనర్సింహ తండ్రి, తర్వాత వారి అనంతరం రాజనర్సింహ మాదిగలకు అనేక సేవాలు చేయడం జరిగింది కానీ నిన్నగాక మొన్న ఎమ్మెల్యేలు గా గెలిచిన కొందరు వ్యక్తులు పార్టీలు మారుతూ శనివారం కాంగ్రెస్ పార్టీలో దామోదర్ అన్నపై చెడు,అసత్య ప్రచారం చేస్తురు కాబట్టి దాని తక్షణమే మానుకోవాలి. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అప్పీలు చేస్తున్నాం తెలంగాణ దళిత జనాభాలో నూటికి 70 శాతం ఉన్న మాదిగలకు మరొక మంత్రి పదవి ఇచ్చి సముచిత న్యాయం చేయాలని చెప్పి మేము వారిని కోరుతున్నాం. మాదిగ సామాజిక వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు దామోదర్ రాజనర్సింహపై చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని చెప్పి ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.

# అవతరణ వేడుకలకు కలెక్టరేట్ ముస్తాబు

సూర్యాపేట జూన్ 01(మనం ప్రతినిధి): జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం లో వేడుకలు ఏర్పాటుకు పూర్తి చేశారు. మంత్రులు శాసన సభ్యులు శాసన మండలి సభ్యులు వివిధ హోదాలో ఉన్న ప్రభుత్వ పెద్దలు హాజరు కానున్నారు మంత్రి జిల్లా కలెక్టర్ ప్రసంగించనున్న నానేపథ్యంలో సభ నిర్వహణ ఏర్పాటు అధికారులు పరిశీలించారు రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారు. అదేవిధంగా సాంస్కృతి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ శతకాలను ప్రదర్శనను తిలకించేందుకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలకుండా అధికారులు ఏర్పాట్లు చేయడం జరిగింది సాయంత్రం వేళవిద్యుత్ కాంతుల వెలుగులతో సమీకృత కార్యాలయం ముస్తాబయింది.

# 6న జేబీసీసీఐ టెక్నికల్ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం

- రిటైర్డ్ ఉద్యోగుల 20 లక్షల సర్వీస్ గ్రాట్యుటీ సమస్యను ప్రస్తావించాలి
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మంచిర్యాల, 1 జూన్(మనం న్యూస్): బొగ్గు గని కార్మికులకు సవరించిన క్యాడర్ స్కీంపై చర్చించడానికి ఈ నెల 6న కోల్ ఇండియా హెడ్డాఫీస్ కోల్‌కత్తాలో యాజమాన్యం, కార్మిక సంఘ నాయకులతో జేబీసీసీఐ టెక్నికల్ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండం రాజు రాంచందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ లు, సింగరేణి విశ్రాంత కార్మికుల సంఘం మంచిర్యాల జిల్లా గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. గత డిసెంబర్ లో జరిగిన సమావేశంలో మినిట్స్ 8వ అంశంలో అధికారులకు 2017 జనవరి నుంచి 20 లక్షల సర్వీస్ గ్రాట్యుటీ సీలింగ్ అమలు చేసినట్లుగా రిటైర్డ్ విశ్రాంత ఉద్యోగులకు కూడా అదే తేదీ నుంచి అమలు పరచాలని డ్రాఫ్ట్ చేయడం జరిగిందని, కావున ఈ నెల 6 న జరిగే సమావేశంలో 20 లక్షల సర్వీస్ గ్రాట్యుటీ సమస్య ను ఎజెండాలో పొందుపరచి చర్చించి త్వరగా అమలు పరచాలని కోరారు.

# నీతికి నిజాయితీకి మారుపేరు యాదవులు





- జిల్లా యాదవ భవనంలో నూతన ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం
- ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో పనిచేయాలి
- యాదవులు అన్ని రంగాలలో రాణించాలంటే చదువు ఒక్కటే మార్గం
- సన్మానోత్సవంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమెల్యే బీర్ల అయిలయ్య

నల్గొండ, జూన్ 1( మనం న్యూస్): నీతికి నిజాయితీకి మారుపేరు యాదవులు అని యాదవ ఉద్యోగులు సామాజిక బాధ్యతతో పనిచేయాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా యాదవ సంఘ భవనంలో జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన యాదవ ఉద్యోగుల ఆత్మీయ సన్మానోత్సవం, రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ అథారిటీ సభ్యులు డా. వర్రె వెంకటేశ్వర్లు యాదవ్, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం ల సన్మానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందాలంటే చాలా కృషి చేయాల్సి ఉంటుందని, నూతన ఉద్యోగులందరూ తమ శక్తి మేరకు, కుటుంబ సభ్యుల సహకారంతో ఉద్యోగాలు పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

యాదవులు కూడా అన్ని రంగాలలో రాణించాలంటే చదువు ఒకటే మార్గం అని, అందరూ చదువుకొని విద్యా, ఉద్యోగ పరంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతూ జాతి అభివృద్ధికి కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే, సమాచార హక్కు చట్టం మాజీ ప్రధాన కమీషనర్‌గా సమర్థవంతంగా అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి డా.వర్రె వెంకటేశ్వర్లు యాదవ్‌ని రాష్ట్ర పోలీస్ కంప్లయింట్ అథారిటీ సభ్యులుగా నియామకం చేశారని అన్నారు. డా.వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారుతనంతో పనిచేసినప్పుడు ప్రజాస్వామ్య పరిపాలనకు ఒక మెట్టు లాంటిది ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పారదర్శక పరిపాలన అందించాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బడుగులింగ్ యాదవ్ దూదిమెట్ల బాలరాజ్, పిల్లి రామరాజు యాదవ్ తదితరులు మాట్లాడారు. తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్ యాదవ్, ప్రధాన వక్త డాక్టర్ బెల్లీ యాదయ్య, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లొడంగి గోవర్ధన్ యాదవ్, అఖిల భారత యాదవ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు ఎక్కడుంటే.. ఎర్రజెండా అక్కడ...

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య

తుర్క యంజాల్, జూన్ 1(మనం న్యూస్): కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడేది ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు. దుబ్బ యాదయ్య అధ్యక్షతన జరిగిన రాగన్నగూడ (జేఎన్ఎన్ యుఆర్ఎం) గృహకల్పల శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ, ప్రజల కష్టాలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా ఉంటుందని అన్నారు. దేశంలో ప్రజలు తీవ్రమైన ఆర్థిక అసమానతలతో ఉన్నారని, ఆర్థిక సమానత్వాన్ని సాధించకుండా దేశం ముందుకు పోదని అని అన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని, గృహకల్ప లో అనేక సమస్యలపై సిపిఐ పార్టీ పోరాడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలు ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం, నూతన కమిటీని ప్రకటించారు. సిపిఐ రాజీవ్ గృహకల్ప జేఎన్ఎన్‌యుఆర్ఎమ్, కార్యదర్శిగా డి శివప్రసాద్, సహాయ కార్యదర్శిగా దుబ్బ యాదయ్య, బోడియా నాయక్ లతో పాటు 11 మంది కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు పి. శివకుమార్ గౌడ్, పల్లపు శివకుమార్, కాలనీ అధ్యక్షులు అంజయ్య, సుందరమ్మ, రోజా రాణి, బోడి, చాందిని, సరోజ రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

తుర్క యంజాల్, జూన్ 1(మనం న్యూస్): అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తుర్క యంజాల్ మున్సిపాలిటీ సమితి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు పి శివకుమార్ గౌడ్ హాజరై నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులుగా గండికోట శివ , ఉపాధ్యక్షులుగా చరణ్ ప్రధాన కార్యదర్శి వివేక్, సహాయ కార్యదర్శి బాలు గౌడ్, మొత్తం 11 మంది కౌన్సిలర్ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. శివకుమార్ గౌడ్, మాట్లాడుతూ, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12 న లక్నో నగరంలో ఏర్పాటు అయిందని, భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, నాటి స్వాతంత్ర ఉద్యమం మొదలుకొని నేటి తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి విజయం సాధించిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. పాఠశాలల పున ప్రారంభం కాకముందే పుస్తకాలు బ్యాగులు డ్రెస్సులు యదేచ్ఛగా అమ్ముతున్నారని, విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆయన అన్నారు. పాఠశాల అనుమతులు, బిల్డింగ్ పర్మిషన్లు లేకుండానే పెద్ద పెద్ద అంతస్తులలో స్కూలు నిర్వహణ చేపట్టారని ఇలాంటి స్కూల్లో పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటర్నేషనల్ ఇ టెక్నో ఒలంపియాడ్ అంటూ వింత వింత పేర్లతో విద్యార్థులను మభ్యపెడుతూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. నూతన కమిటీ నాయకత్వం రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేయాలని ఆయన సూచించారు.



# రోడ్డు ప్రమాదంలో పీడీ కడారి రవి మృతి

- ఉమ్మడి జిల్లా క్రీడా రంగంలో విషాదం

కరీంనగర్ స్పోర్ట్స్ మే 1( మనం న్యూస్)

జిల్లాకు చెందిన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కడారి రవి (57) ఆదివారం అకాల మరణం చెందారు. జిల్లా క్రీడా రంగంలో తన కంటు ఒక ప్రత్యేకతను సంతరించుకున్న రవి ఆదివారం ఉదయం హైదరాబాద్ హైవే లోని కొమురవెళ్ళి సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలు కాగా సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందారు. రవికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య గృహిణి కాగా కుమారుడు మైకేల్ హైదరాబాద్ లో ఇంజనీరింగ్ చదువుతున్నారు. ఉమ్మడి జిల్లా అథ్లెటిక్ క్రీడాకారునిగా జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర క్రీడా పతాకాన్ని రెపరెప లాడించిన రవి నేడు లేరనే వార్త ఉమ్మడి జిల్లా క్రీడారంగాన్ని విషాదంలో ముంచింది. గతంలో హైదరాబాద్‌లోని జ్ఞాన భారతి, సుమతి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తూ ఎందరో వ్యాయామ విద్య ఉపాధ్యాయులను తీర్చిదిద్దిన ఘనత రవికే దక్కింది. అదే విధంగా ప్రభుత్వ వ్యాయామ విద్య ఉపాధ్యాయుడిగా 2002 మే 31న శనిగరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఉద్యోగంలో చేరిన రవి అక్కడి నుంచి దాచారంకు బదిలీ అయ్యారు. అనంతరం 2013లో ఫిజికల్ డైరెక్టర్గా పదోన్నతి పొంది జమ్మికుంట పాఠశాలలో చేరారు. అక్కడి నుంచి జంగపల్లికి తదనంతరం 317 జీవో ప్రకారం పెద్దపల్లి జెడ్పీహెచ్ఎస్ (బాలుర) కు బదిలీ పై వెళ్ళారు. ఎంతో మంది క్రీడాకారులను జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్ది అనేక సంస్థలలో వారు ఉద్యోగాలతో స్థిరపడేలా కృషి చేసిన ఘనత ఆయనే దక్కింది. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ సంఘానికి ప్రధాన కార్యదర్శిగా, వ్యాయామ విద్య ఉపాధ్యాయ రిసోర్స్ పర్సన్గా కొనసాగుతున్న రవి గతంలో ఉమ్మడి జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శిగా, పెటా సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర పెటా సంఘం బాధ్యులుగా వివిధ హోదాల్లో పని చేసి అరుదైన ఘనతను దక్కించుకున్నారు.

**క్రీడా కార్యక్రమాలకు వెళుతూనే..**

2000 మిలీనియమ్ వ్యాయామ వృత్తి విద్య కళాశాల హైదరాబాద్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం, జింఖాన గ్రౌండ్స్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలకు వెళ్ళేందుకు ఆదివారం ఉదయం కరీంనగర్ నుంచి బయలు దేరిన ఆయన ఆ రెండు ఈవెంట్లలో పాల్గొనకముందే అనంతలోకాలకు చేరడం అందరిని కలిచి వేసింది.



**పలువురి సంతాపం...**

ఫిజికల్ డైరెక్టర్, అథ్లెటిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి రవి మృతితో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు క్రీడా రంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. తన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల డీవైఎస్ఓలు శ్రీనివాస్ గౌడ్, సురేష్, రాందాస్, రవి, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, మహ్మద్ కరీం, నాగిరెడ్డి సిద్దారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పీఈటీల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అంతటి శంకరయ్య, శ్రీనివాస్, బాబు శ్రీనివాస్, ఆడేపు శ్రీనివాస్, వేల్పుల సురేందర్, దాసరి రమేశ్, అథ్లెటిక్ సంఘం భాద్యులు హరికిషన్, రమేశ్, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శులు కొమురోజు శ్రీనివాస్, వేణుగోపాల్ తో పాటు పలు క్రీడా సంఘాల భాద్యులు చల్ల హరిశంకర్, ముస్త్యాల రవీందర్, సీహెచ్ సంపత్ రావు, గిన్నె లక్ష్మణ్, ఎండీ యూనిష్ పాష, వై మహేందర్ రావు, సొల్లు సారయ్య, కొరిమి సంతోష్, మహమ్మద్ కరీం, మిల్కూరి సమ్మిరెడ్డి, వంగపల్లి సూర్యప్రకాశ్, సిలివేరి మహేందర్, కనకం సమ్మయ్య, ఎల్వీ రమణ, బిట్ర శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, తదితరులు సంతాపం తెలిపారు.

# రాజన్న ఆలయ గోశాల నిర్మాణానికి స్థల సేకరణ

## వేములవాడ రాజన్నఆలయంలో జరగబోవు అభివృద్ధి,గోశాలలో జరిగిన పలు అంశాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి సూచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల జూన్ 1 ( మనం దినపత్రిక):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన రాజన్న కోడెల సంరక్షణ కోసం అత్యాధునిక వసతులతో,సువిశాలమైన నూతన గోశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి,అధికారులకు సూచించారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ఇటీవల ఖతార్ పర్యటనలో భాగంగా తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాష్ట్రనికి తిరిగి వచ్చిన నేపథ్యంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో కలవడం జరిగింది.. ఈ సందర్భంగా ఇటీవల 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరి చేయడం పట్ల, ఇటీవల ఏఐసీసీ ప్రకటించిన కమిటీల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ,డిలీమిటేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృత్ఙతలు తెలపడం జరిగింది.. ఖతార్ పర్యటన వివరాలను ముఖ్యమంత్రి గారికి వివరించడం జరిగింది రాజన్న ఆలయంలో జరగబోవు అభివృద్ధి,గోశాలలో జరుగుతున్న పలు అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. గోశాలలోని కోడెలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని, అత్యాధునిక వసతులతో సువిశాలమైన స్థలంలో నూతన గోశాల నిర్మాణం కోసం స్థల సేకరణ చేయాలని వారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోడెలు మృతి చెందడం బాధాకరం,ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా,కోడెలు అనారోగ్య బారిన పడకుండా ప్రభుత్వం తరుపున,ఆలయం తరుపున తగు జాగ్రత్తల తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు తెలిపారు.



## సిరిసిల్లలో బద్మాషులు చిత్రబృందం సందర్శన

- చిన్న సినిమాలను ఆశీర్వాదించండి.. డైరక్టర్ శంకర్ చేగూరి

**రాజన్న సిరిసిల్ల జూన్ 1 ( మనం ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బద్మాషులు చిత్ర బృందం ఆదివారం పర్యటించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డైరక్టర్ శంకర్ చేగూరి, హిరోలు మహేశ్ చింతల, విద్యాసాగర్ కారంపురిలతో పాటు పలువురు నటి నటులు ర్యాలీ నిర్వహించి తమ చిత్రం బద్మాషులు ఈ నెల 6న విడుదల అవుతుందని ప్రచారం నిర్వహించారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరక్టర్ శంకర్ చేగూరి మాట్లాడుతూ చిన్న సినిమాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రేక్షక దేవుళ్లపై ఉందన్నారు. బద్మాషులు మంచి హస్య చిత్రమని, పల్లెటూరి వాతవరణంలో, గ్రామీణ నేపథ్యంలో చిత్రకరించిన ఈ బద్మాషులు సినిమా బాగా అవుట్ పుట్ వచ్చిందన్నారు. ఈ నెల 6న దియోటర్లలో విడుదల కానుందన్నారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసియ ఆశీర్వాదించాలన్నారు. సిరిసిల్ల ప్రజలు స్వాగతం పలికిన తీరు మనస్సుకు నచ్చిందన్నారు. హిరో మహేశ్ చింతల, విద్యాసాగర్ కారంపురి మాట్లాడుతూ తాము ఈ సినిమాలో హిరోలుగా చేశామని, చక్కని కుటుంబ కథా చిత్రమన్నారు. ఈ సినిమా చూస్తే నవ్వని వారుండరన్నారు. దియోటర్లకు వచ్చి రెండు గంటల చక్కగ నవ్వుకొని పోవచ్చన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన నేత కార్మిక కుటుంబానికి చెందిన విద్యాసాగర్ ఈ సినిమాలో హిరోగా నటించాడు. బద్మాషులు సినిమాను మీడియాతో పాటు సోషల్ మీడియా బృందాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. చిత్ర బృందానికి సిరిసిల్ల ప్రెస్ క్లబ్ సభ్యులు, బలగం టీవీ సీఈవో బాలు కాయితి సిరిసిల్ల సత్కరించారు. గాయకుడు ఆకునూరి దేవయ్య, నక్క శ్రీకాంత్, గజ్జెల ఆశోక్ ల పాటలు అలరించాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**ముత్తారం జూన్ 1 (మనం న్యూస్):** ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామానికి చెందిన బియ్యని లింగయ్య ఇటీవల మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదివారం మైదం బండ లోని లింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు ఆయనతోపాటు ముత్తారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సూదాటి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కోడెల రక్షణకు పట్టిష్ట చర్యలు

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి
- 300 మంది కోడెలను స్థానిక రైతులకు పంపిణీకి చర్యలు
- 500 పశువులకు ఎల్.ఎస్.డి వ్యాక్సినేషన్ పూర్తి
- అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగా మొత్తం 17 కోడెలు మృత్యువాత



**రాజన్న సిరిసిల్ల, జూన్-01 ( మనం ప్రతినిధి):** వేములవాడ తిప్పాపూర్ లోనే గోశాలలో ఉన్న కోడెల రక్షణకు పట్టిష్ట చర్యలు చేపట్టామని,ఈ మెడికల్ క్యాంపు కోడెలు పూర్తి ఆరోగ్యంగా అయ్యేవరకు నిర్వహిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట 8 కోడెలు మరణించగా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై 5 వెటర్నరీ డాక్టర్లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాలలోని పశువులను పరిశీలించడం జరిగింది. రెండవ రోజు అనారోగ్య కారణంతో మరో 5 కోడెలు మరణించాయి. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కోడెల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి ఎల్.ఎస్.డి వ్యాక్సిన్ 500 పశువులకు వేసామని తెలిపారు. అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షించామని, మరో 4 కోడెలు మరణించాయని అన్నారు. గోశాలలో మొత్తం 17 కోడెలు అనారోగ్య పరిస్థితులతో మరణించాయని, మిగిలిన పశువులు ఆరోగ్యంగా ఉన్నాయని ఈ మెడికల్ క్యాంపు కోడెలు పూర్తి ఆరోగ్యంగా అయ్యేవరకు నిర్వహిస్తామని , 300 కోడెలను స్థానిక రైతులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

# మరుగుతున్న నూనెలు.. మండుతున్న గుండెలు

- ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న హోటల్లు.
- పత్తాలేని ఫుడ్ ఇన్స్పెక్టర్..
- అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించాలాంటూ ప్రజల డిమాండ్

**పెద్దపల్లి జూన్ 01 (మనం ప్రతినిధి):** నూనెను మళ్ళీ మళ్ళీ మరిగించొద్దు..తద్వారా కొలెస్ట్రాల్,గుండెకు ముప్పు అని ఒకవైపు వైద్యులు చెబుతున్న గానీ కొందరు ఎందుకో పట్టి పట్టినట్టు వ్యవహారిస్తూ ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా ఉంటున్నారు టిఫిన్ సెంటర్స్, పాస్ట్ ఫుడ్ కేంద్రాలు...సాధారణంగా మిగిలిన నూనెను మళ్లీ మళ్లీ మరిగించి నూనె వంటకు వాడుతుంటారు.ఇలా చేయడం ఆరోగ్యానికి ఎంతో హానికరం అని తెలిసిన గాని ఎవరు చూస్తారులే,ఏం అడుగుతారులే అని ఒక నమ్మకమో గానీ హోటల్స్ టిఫిన్ సెంటర్స్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ వాళ్ళు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలను దోచేస్తున్నారు....వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా లోని పెద్దపల్లి రామగుండం మంథని నియోజకవర్గ పట్టణాలలో అలాగే పలు మండలాల్లోని రూరల్ ప్రాంతాలలో ఉన్న టిఫిన్ సెంటర్ లో రోజు జరుగుతున్న తంతు..నూనెను మళ్ళీ మళ్ళీ మరిగిస్తూ మరి దీనిపై స్థానిక అధికారులు గానీ ఫుడ్ ఇన్స్పెక్టర్ గానీ స్పందించకపోవడం చూస్తే సిగ్గు చేటని హోటల్ కు వచ్చిపోయే వారు, స్థానిక ప్రజలు మండిపడుతున్నారు....







**ఫుడ్ ఇన్స్పెక్టర్ గారూ జర పెద్దపల్లి జిల్లా హోటళ్ళను చూడండి ప్రభో**

గత సంవత్సరం నుండి జిల్లా వ్యాప్తంగా పలు హోటళ్ళు,టిఫిన్ సెంటర్స్, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలలో ఇంత జరుగుతున్న గానీ నేటికి ఆహార భద్రత అధికారి మాత్రం తనిఖీ చేసినట్లు ఎక్కడ కనబడలేదు,వినబడను లేదు.ఇదే సందట్లో సడెమియా అన్నట్లుగా తనిఖీలు లేవు, ఎవరు అడగటం లేదు, పట్టించుకోవడం లేదనే సాకుతో ఇస్తారాజ్యంగా నాసిరకం వంటలు, పాడైనా ఆహారం అమ్ముతూ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. అసలు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉన్నాడా? లేడా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న పట్టణ అలాగే మండలాల ప్రజలకు, మరి ఇప్పటికైనా స్థానిక అధికారులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ స్పందించి ఇలాంటి హోటల్లపై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పెద్దపల్లి డిసిపి పీ. కరుణాకర్‌కు పోలీసు సేవా పథకం



**పెద్దపల్లి జూన్ 1 (మనం ప్రతినిధి):** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ సేవ పథకాలను ప్రకటిస్తూ కేంద్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్ కు పోలీసు సేవా పథకం ప్రకటించింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న మరికొంతమంది పోలీసులను సైతం వివిధ పథకాలకు ఎంపిక చేసింది.

# ఉద్యమంలో కార్మికులు, ప్రజలది ప్రధాన భూమిక

- టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ
- టీజేఎఫ్ రజతోత్సవ సభలో జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్ట్ భస్కర్ల రాజేశం కు ఘన సన్మానం



**మంచిర్యాల, 1 జూన్ (మనం న్యూస్):** తెలంగాణా ఉద్యమ సమయంలో జర్నలిస్ట్ భస్కర్ల రాజేశం తన వార్తా కథనాలతో మంచిర్యాల జిల్లాలో సింగరేణి కార్మికులను, ప్రజలను చైతన్య పరిచి ఉద్యమంలో ముఖ్య భూమికను పోషించారని టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు . తెలంగాణా జర్నలిస్ట్ ఫోరమ్ (టీజేఎఫ్) మంచిర్యాల తూర్పు జిల్లా నుంచి పాల్గోని రాష్ట్ర సాధనకు కృషి చేసిన కోల్ బెల్ట్ సీనియర్ రిపోర్టర్ (నమస్తే తెలంగాణా) టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ల రాజేశం ను జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్ట్ గుర్తించి టీజేఎఫ్ రజతోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతు, కోల్ బెల్ట్ సీనియర్ రిపోర్టర్ స్వర్గీయ ఎండీ మునీర్ సారథ్యంలో సింరేణి జేఏసీకి కో కన్వీనర్ గా జర్నలిస్ట్ భస్కర్ల రాజేశం, సకల జనుల సమ్మెలో, 44 రోజుల ధీక్షలో పాల్గోనడమే కాకుండా సాగరహారం, మిలీనియం మార్చ్ లో పోరాడి, జర్నలిస్ట్ గా తన వంతు తెలంగాణా జర్నలిస్ట్ ఫోరంతో రాష్ట్ర సాధనకు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని ఉద్యమించారన్నారు . మలిదశ ఉద్యమం మొదలయైన 2001 నుంచి భాస్కర్ల రాజేశం ప్రతీ ఉద్యమంలో చురకైన పాత్ర పోషించారని, తెలంగాణా ఉద్యమంలో తన కృషిని గుర్తించి జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్ట్ గా గుర్తించి సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతు, మలిదశ తెలంగాణా ఉద్యమం మొదటి రోజు జల విహార్ లోని కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపన నుంచి తాను రాష్ట్ర సాధనలో పాల్గొని పోరాడారని, తన కృషిని గుర్తించి జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్ట్ గా సత్కరించడం, ఈ గౌరవం దక్కడం పట్ల టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఉమేష్, ప్రధాన కార్యదర్శి చెట్ల రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రగతిలో ఉద్యోగ సంఘాలు భాగస్వామ్యులు కావాలి

- సింగరేణి ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసెన్ ఆఫీసర్లు ఉద్యోగ సంఘాలతో సీఎండీ ఎన్.బలరాం



**మంచిర్యాల, 1, జూన్ , ( మనం న్యూస్):** మారుతున్న మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా సింగరేణి సంస్థ బహుముఖ వ్యాపార విస్తరణ దిశగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తోందని, ఈ పరిస్థితుల్లో ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపుదలకు, గైర్హాజరు తగ్గింపునకు ఉద్యోగ సంఘాలు సహకరించాలని, సంస్థ ప్రగతిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరాం కోరారు. కార్పోరేట్ కార్యాలయం నుంచి ఆయన తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ చీఫ్ లైసెన్ ఆఫీసర్లు, ఏరియాలోని లైసెన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, బొగ్గు మార్కెట్లో సింగరేణి ఎదుర్కొంటున్న సవాళ్లు తదితర అంశాలను విపులంగా వివరించారు, సింగరేణి సంస్థ ముందుకు వెళ్లాలంటే కార్మిక సంఘాలు కూడా యాజమాన్యానికి పూర్తి సహకారం అందించాలని, ముఖ్యంగా ఉత్పాదకత బాగా పెరగాల్సి ఉందని, ప్రతీ ఉద్యోగి ఎనిమిది గంటల షిఫ్ట్ సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేస్తూ యంత్రాల ను కూడా గరిష్టంగా వినియోగించాల్సి ఉందన్నారు. దేశంలోని ఇతర బొగ్గు సంస్థలతో పోల్చుకుంటే సింగరేణి బొగ్గు ధర ఎక్కువ ఉండటం వల్ల వినియోగదారులు క్రమంగా దూరం అవుతున్నారని, కాబట్టి ఉత్పాదకత పెంపుదల ప్రతీ ఒక్కరి బాధ్యతన్నారు. బొగ్గు నాణ్యతా ప్రమాణాలను పెంచాలని, రక్షణతో పని చేయాలని, ఇందుకు కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు తమ పరిధిలోని సభ్యులను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల నుంచి పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసెన్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, కంపెనీ చేపట్టబోయే విస్తరణ ప్రణాళికలు విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. అలాగే కంపెనీ ప్రగతికి దోహదపడే పలు కీలక సూచనలను చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగేలా కార్మికులను చైతన్య పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారిని భాగస్వాములను చేయడంపై, కంపెనీ అభివృద్ధిపై వారి సూచనలను తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల చీఫ్ లైసెన్ ఆఫీసర్, జీఎం మణుగూరు దుర్గం రాంచందర్, ఎస్టీ ఉద్యోగుల చీఫ్ లైసెన్ ఆఫీసర్, జీఎం ఇల్లందు వీసం కృష్ణయ్య, బీసీ ఉద్యోగుల చీఫ్ లైసెన్ ఆఫీసర్, ఐటీ (హెచ్ఓడీ) హరి శంకర్, సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారా యణ, కె వెంకటేశ్వర్లు, ఈడీ సుభాని, జీఎం (సీపీపీ) మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్.వి రాజశేఖర్ రావు, కార్పోరేట్ జనరల్ మేనేజర్లు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

## బొగ్గు ఉద్యోగుల సమస్యలపై సమావేశం



**మంచిర్యాల, 1, జూన్ , ( మనం న్యూస్):**కోల్కతాలోని కోల్ భవన్లో కోల్ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ అధ్యక్షతన బొగ్గు ఉద్యోగుల ఫోరం కు సంబంధించిన మెడికల్ ,పెన్షన్ ముఖ్య సమస్యలపై సమావేశాన్ని నిర్వహించారు . వీటికి సంబంధించిన పలు అంశాలపై అన్ని వివరాలతో జరిగిన ఈ సమావేశంలో సమస్యలపై ఫలవంతమైన చర్చలు జరిగాయని ,త్వరగా పరిష్కారం అవుతాయన్న ఆశను వ్యక్తం చేశారు . వైద్యానికి సంబంధించిన మెడికల్ కార్డు సిపిఆర్ఎంఎస్ స్కీం లో సిపిఆర్ఎంఎస్(అధికారులకు), సిపిఆర్ఎంఎస్-ఎన్ ఇ (ఇతర ఉద్యోగులకు) పెన్షన్ కింద వైద్యానికి సంబంధించి స్థిర కార్పస్ ఫండ్ పెంపుదల ఉండేలా చూడటం , ఈ స్కీం కింద, సిపిఆర్ఎంఎస్(అధికారులకు) నివాస చికిత్సకు వ్యతిరేకంగా మొత్తాన్ని పెంచడం, సిపిఆర్ఎంఎస్-ఎన్ ఇ (ఇతర ఉద్యోగులకు) నివాస చికిత్సకు వ్యతిరేకంగా మొత్తాన్ని ప్రారంభించడం, అన్ని ఎంప్యానెల్ ఆసుపత్రులలో నగదు రహిత చికిత్స లాంటి అంశాలపై చర్చించారు. అలాగే పట్టణం, నగరంలో ఎంప్యా నెల్ ఆసుపత్రులు అందుబాటులో లేని ఎంప్యానెల్ .ఎన్ ఎ బి ఎచ్ ఆసు పత్రులలో ఓ .పి.డి చికిత్సను అనుమతించేల చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా రిజిస్టర్ డాక్టర్ల క్రింద మాత్రమే చికిత్సకు అనుమతించాలను, సూచించిన మందులను తిరిగి చెల్లించ వద్దని , వినికిడి పరికరాలు, కళ్ళజోడు కొనుగోలుకు వ్యతిరేకంగా తిరిగి చెల్లించ వద్దన్నారు. మాజీ ఉద్యోగి వైద్యానికి సంబందించిన క్లెయిమ్ లను సమర్పించి న 45 రోజుల్లోపు వైద్య బిల్లులను చెల్లించేలన్నారు. ఈసిఎల్, బిసిసిఎల్ , సిసిఎల్ ,ఎన్సిఎల్ బొగ్గు కంపెనీల వద్ద పిఆర్బి సెల్ పనితీరుపై కూడా చర్చించారు. మాజీ ఉద్యోగు లందరికీ ఉద్యోగం నుంచి పదవి విరమణ అయినతర్వాత రావలసిన టెర్మినల్ ప్రయోజనాల పరిష్కారం పై , క్లెయిమ్ చేయబడిన అన్ని ప్రయోజనాల పై సమావేశం లో తీవ్ర జాప్యం జరుగకుండా త్వరగా పరిష్కారం అయ్యేలా సమావేశం లో నిర్ణయం తీసుకున్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూన్ 01 (మనం ప్రతినిధి):** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 9.51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు. వేడుకలలో ఉదయం 10 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 10.11 నుంచి 10.15 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. అవుతున్న దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్, ఏసిపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే నాబలం

- రాజకీయ బ్రోకర్ల మాట నమ్మి అధైర్య పడొద్దు
- కాంగ్రెస్ అధిష్టానం అన్ని పరిగణంలోకి తీసుకొనే గుర్తింపు నిస్తుంది
- సన్నబియ్యం పంపిణీ పథకం దేశానికి ఆదర్శం
- నా జన్మదిన వేడుకల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం
- రాష్ట్ర పర్యాటక అభివద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్





**సూర్యాపేట జూన్ 01 (మనం ప్రతినిధి):** కార్యకర్తలు ప్రజలే నా బలమని వారి ఆశీర్వాదంతోనే ఈ స్థాయి వరకు చేరానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం రమేష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తన నివాసంలో అభిమానులు నాయకులు కార్యకర్తలు పటేల్ తో భారీ కేకును కట్ చేయించి గజమాలవేసి సత్కరించారు ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నాయకులకు పార్టీ ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తుందని.. రాజకీయ బ్రోకర్ల మాట్లాడే మాటలకు కార్యకర్తలు అధైర్య పడవద్దని స్పష్టం చేశారు ప్రతి అంశం అధిష్టానం గమనించి పరిగణంలోకి తీసుకుంటుందని తెల్చి చెప్పారు. కచ్చితంగా పార్టీ అభివద్ధి కోసం పాటుపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. రాబోయే స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు నాయకులు కషి చేయాలని పిలుపునిచ్చారు సోనియా రాహుల్ మల్లికార్జున కార్గే ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసిన సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.. జూన్ 2 న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మరిన్ని సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు శ్రీకారం చుట్టనుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి తపన అని తెలిపారు. అనంతరం రమేష్ రెడ్డికి పలువురు శాలువా కప్పి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### జిల్లా కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు

కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పటేల్ రమేష్ రెడ్డి సతీమణి పటేల్ లావణ్య వంద మందితో కలిసి రక్తదానం చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని నూతన బస్టాండ్ ఫ్లైఓవర్ ఖమ్మం క్రాస్ రోడ్ తో పాటు పలు వార్డుల్లో అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ చేశారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.. ఈ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శీను ఉర్లుగొండ లక్ష్మి నరసింహస్వామి ఆలయ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊర గాయత్రి రామ్మూర్తి యాదవ్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి షఫీ ఉల్లా వల్దాస్ దేవేందర్ వెలుగు వెంకన్న మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్ పిల్లల రమేష్ బంటు చొక్కయ్య ఆరిఫ్ ఎడ్ల గంగ భవాని వీర మల్లు యాదవ్ నిమ్మల వెంకన్న జ్యోతి కరుణాకర్ తండు శ్రీనివాస్ యాట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టీయూసీ 327 ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**నల్లగొండ - జూన్ 1 (మనం న్యూస్):** నేడు నల్గొండ జిల్లా కేంద్రంలో ఐ ఎన్ టి యు సి 327 ట్రాన్స్కో నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్ నల్గొండ ట్రాన్స్ కో కో సర్కిల్ కార్యాలయం వద్ద ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి 327 సెక్రటరీ జనరల్ ఈ.శ్రీధర్ విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల మీద , కార్మికుల కోసం నిరంతరం పని చేసే యూనియన్ మా 327 యూనియన్ అని తెలియజేశారు.దేశంలోనే అత్యధిక కార్మిక సంఘాలు ఐ ఎన్ టి యు సి కింద ఉన్నాయి.దేశం లోనే నెంబర్ .1 ఐ ఎన్ టి యు సి యూనియన్ అని చెప్పడం జరిగింది. మా ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ లో కింది స్థాయి ఉద్యోగి కి కూడా కోటి రూపాయల ఇన్యూస్ రెన్స్ వచ్చేవిధంగా బ్యాంకు ల తో ఎం ఓ యు ఒప్పందానికి కషి చేయడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్ , సెక్రటరీ భూపాల్ రెడ్డి , రాష్ట్ర నాయకులు నీలం ఐలేష్ , ఎన్ పి డి సి ఎల్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ ,ఎల్లారెడ్డి మరియు ట్రాన్స్కో నాయకులు చందులాల్ , నరేందర్, యాదగిరి ,రమేష్ ,వెంకట్ , రాము,రామకష్ణ ,శ్యామ్, రాము , గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



## వేముల వీరేశం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎద్దుల పూరి కష్ణ

**చిట్యాల, జూన్ 01(మనం న్యూస్):** చిట్యాల మున్సిపాలిటీ పట్టణంలో నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం జన్మదినం సందర్భంగా చిట్యాల మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కష్ణ ఆధ్వర్యంలో వేముల వీరేశం చిత్ర పటానికి పూలతో పూలాభిషేకం , పాలతో క్షిరాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## బుద్ధవనం సందర్శించిన థాయిలాండ్ బౌద్ధ భిక్షువులు



**నాగార్జున సాగర్ జూన్ 1 మనం న్యూస్:** నాగార్జునసాగర్ లోని బుద్ధ వన%శీ%ను థాయిలాండ్ దేశపు బౌద్ధ బిక్షువులు అంతర్జాతీయ నటులు, సిద్ధార్థ గౌతమ పాత్రధారి గగన్ మాలిక్ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనం మహా స్తూపంలో 2022 నవంబర్ 29వ తేదీన బుద్ధుని ధాతువులను ఇండోనేషియా దేశం నుంచి తీసుకువచ్చి బహుకరించిన మహాభాగ్యం గగన్ మాలికే దక్కుతుంది. మరల ఆదివారం నాడు థాయిలాండ్ చెందిన బౌద్ధ బిక్షువులు గుల్బర్గా ను సందర్శించిన అనంతరం వారితో పాటు కలిసి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ పాదాలు వద్ద పుష్పాంజలు ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం, స్థూపవనాలను సందర్శించి మహాస్తుభంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. వీరితోపాటు బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, బుద్ధ వనం మేనేజర్( ఆర్ట్ మరియు ప్రమోషన్స్), స్థపతి శ్యాంసుందర్రావు తదితరులు ఉన్నారు.

## నిరంతరం ప్రజల మధ్యనే ఉండే నాయకుడు పటేల్



**సూర్యాపేట జూన్ 1 (మనం ప్రతినిధి):** ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం ప్రజల పక్షాన నిలిచే జన హదయనేత రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఉండ్రుగొండ గిరి దుర్గం అభివద్ధి డాక్టర్ డాక్టర్.ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పటేల్ రమేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సుమారు 1000 మంది పేద ప్రజల కు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల హదయాల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. స్ప్రెడ్ ఇండియా సంస్థ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించారని సర్పంచ్ గా, కాంగ్రెస్ నాయకులు గా ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కషి చేశాడని కొనియాడారు రానున్న రోజుల్లో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సాజిద్ ఖాన్, నాయకులు గుణగంటి నాగరాజు, తమ్ముడు పాషా, ఉబేర్, మహమ్మద్ హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

- మన ఊరి పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడి లో చేర్పిద్దాం
- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపు
- విద్యార్థుల నమోదు ప్రచార జాతా ప్రారంభం

**నలగొండ- జూన్ 1( మనం ప్రతినిధి):** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,

చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు.




బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపునిచ్చారు.

ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి నల్లగొండ కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో జెండా ఊపి ప్రారంభించారు. అక్కడ హాజరైన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2 పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు

ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది.ఈ ప్రచార జాతాలో ఎస్ ఓ కత్తుల రవీందర్, రాష్ట్ర కార్యదర్శి ఎం .రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాస్ చారి, పెరుమాళ్ళ వెంకటేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, జి అరుణ, సరళ, వి .జగదీష్ బాబు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బద్రీనాథ్, మంగ్ల నాయక్, జిల్లా కార్యదర్శులు గేరా నరసింహ, నల్లపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమర సైదులు, ఎం . మురలయ్య, కె .మధుసూదన్, ఎర్ర నాగుల సైదులు, జానకి, సంధ్యారాణి, రవి, లక్ష్మీనారాయణ, రమణ, కష్ణ, సయ్యదుద్దీన్, రాములు రాజశేఖర్ రెడ్డి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# జులైలో పంచాయతీ ఎన్నికలు..

- పది రోజుల గ్యాప్?లోనే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు..!
- ఎదురుచూస్తున్న ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు
- జూన్ నెల ఆఖరు వరకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం

**నల్లగొండ, జూన్ 1 (మనం ప్రతినిధి):** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పంచాయతీ ఎన్నికల నగారా మోగనుంది. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా జులై నెలలో పంచాయతీ ఎన్నికల నిర్వహించేందుకు రంగం సింద్ధం చేసింది ప్రభుత్వం.

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జూన్ నెలాఖరున ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది ప్రభుత్వం. ముందుగా ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి.. తరువాత సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు పార్టీ సింబల్ తో ఉంటాయి కాబట్టి.. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత పది రోజుల గ్యాప్ లోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.

### జిల్లాలో ఎదురుచూస్తున్న ఆశావహులు...

నల్గొండ జిల్లాలో 845 వరకు గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల తారకవర్గం 2023 జనవరి తో ముగిసింది.

గత 16 నెలలు గా గ్రామపంచాయతీలో పాలకవర్గం లేదు. మాజీ సర్పంచులు తాజా మాజీ సర్పంచులు నాతోపాటు కొత్తగా పోటీ చేయాలనుకునేవారు కూడా ఎదురు చుస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎంపీటీసీ ఎన్నికల ఉంటాయని విశ్లేషకులు అంటున్నారు.

గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా.. దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు నిరుడు జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు గత నెలలోనే ముగిశాయి.వీటికి కూడా ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగిపోయాయి. ప్రస్తుతం అన్నిచోట్లా ఇన్చార్జ్?ల పాలన నడుస్తున్నది. ఒక అధికారి ఐదారు పంచాయతీలు, మండలాలు లేదా మున్సి పాలిటీలను పర్యవేక్షిస్తుండటంతో అభివద్ధి పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా, కాంగ్రెస్ పార్టీ పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు స్థానిక పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత




బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జూన్ చివరి వారంలో లేదా జులై మొదటి వారం నుంచి స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

### పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు

వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది.ఇందుకు సంబంధించిన రెండు బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్నాయి. ఇటీవల కేంద్ర కేబినెట్ కూడా దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేసేందుకు అంగీకరించింది. ఇది పూర్తయ్యేందుకు మరో ఏడాదిన్నర సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రం చేసిన కుల గణన వివరాల ఆధారంగా పంపిన స్థానిక బీసీ రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదిస్తారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉండడంతోఈసారి పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో తప్పని పరిస్థితుల్లో ఇతర పార్టీలు కూడా బీసీలకు అంతే మొత్తంలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. దీంతోనైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు అవుతుందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

## చండియాగంలో పాల్గొనాల్సిందిగా కేంద్ర మంత్రికి ఆహ్వానం



**శంకరపట్నం, జూన్1 (మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 14,15, తేదిలలో తిమ్మాపూర్ లోని, తపాలా నర్సింహ స్వామి ఆలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబోయే మహా చెండి యాగంలో పాల్గొనాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ కనకం కుమారస్వామి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలు నెరవేర్చాలని, బిజెపి పార్టీ పక్షాన ప్రభుత్వంపైన ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు అయిల ప్రసన్న, జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ అధికార ప్రతినిధి రాసమల్ల

# పోరాట యోధులకు, ఉద్యమకారులకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర అమరవీరులకు నా జోహార్లు జై తెలంగాణ..




వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 1 మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు.మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు.పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు.నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు గాను పలు ఫ్లైఓవర్స్,అండర్ పాసులు నిర్మించారని తెలిపారు.కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం,శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్, ఆపిల్,ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.మహానేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ఇక సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు.విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య,వితంతు,గీత,నేత,బీడీ కార్మికులు, వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఉచితంగా అందించారన్నారు.మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాలు,అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇదంతా కూడా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సుదీర్ఘ రాజకీయ,పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు ముఖ్యంగా 2 కోట్ల 45లక్షలకు పైగా ఎకరాలకు సమృద్ధిగా సాగునీరందించి తెలంగాణను సస్యశ్యామలమైన అన్నపూర్ణగా తీర్చిదిద్దారని తెలియజేస్తూ..రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు,దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా జూన్ 1 మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా జూన్ 1 మనం ప్రతినిధి: జిల్లాలో ధాన్యం కోనుగొలులో ఉత్పన్నమయ్యే సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న కాల్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి టోల్ ఫ్రీ నెంబర్ కు రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఏ సమస్యలపై రైతులు ఫిర్యాదులు చేశారు, పరిష్కార వివరాలను సిబ్బందిని ఆడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యానికి కొనుగోలుకు సంబంధించి కాల్ సెంటర్ కుమే 21వ తేదీ నుండి నేటి వరకు మొత్తం 20 ఫిర్యాదులు రాగా పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫిర్యాదు రిజిస్టర్ లో నమోదై ఉన్న చెన్నారావుపేట మండలం సూరిపల్లి రైతు చంద్రశేఖర్ తో, పర్వతగిరి మండల రైతు మధు తో కలెక్టర్ నేరుగా ఫోన్ లో సంభాషించి సమస్య పరిష్కారం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ఈ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ .₹18004253424₹ నెంబర్ ను సద్వినియోగం చేసుకోని ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర,తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ప్రైవేట్ పాఠశాలల దందా షురూ




మంచిర్యాల రూరల్ జూన్ 01,మనం న్యూస్ : మంచిర్యాల నగరంలో విస్తతస్థాయిలో ప్రైవేట్ పాఠశాలలు చదువుల పేరుతో వ్యాపారం కొనసాగిస్తున్నాయి. ముఖ్యంగా మంచిర్యాల నగరంలో కష్ణవేణి టాలెంట్ స్కూల్, నారాయణ హై స్కూల్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిసు ్నాయి. ఈ రెండు పాఠశాలలో పిల్లలు మానసిక ఉల్లాసానికి సంబంధించి ఆటలు ఆడుకునే మైదానం సైతం లేకపోవడం హాస్యాస్పదం. పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు వీరి పాఠశాలలోనే స్టడీ మెటీరియల్స్, యూనిఫామ్స్, ఎక్స్ట్రా కరెక్యులేటర్ యాక్టివిటీస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల జేబులను నిలువు దోపిడి చేస్తున్నారు. అసలు వీరి పాఠశాలల్లో విద్యార్థులకు విద్య బోధించే ఉపాధ్యాయులకు అర్హత ఉందా లేదన్న విషయం విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తెలియదు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, మూత్రశాల, మరుగుదొడ్లు సైతం సక్రమంగా లేవని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.1 వ ఒకటవ తరగతి నుండి మొదలుకొని 10వ తరగతి వరకు ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరిట వేలల్లో వసూలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. వీరి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు పేద విద్యార్థులకు 10 శాతం సీట్లు కేటాయించడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు..

- సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు...

చిగురుమామిడి:జూన్ 1 (మనం న్యూస్):కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, సుందరగిరి, గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం అదివారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ అభివద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.మరో కొండగట్టుగా దినదిన అభివద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అభివద్ధిలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.





## సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ కు నివాళులర్పించిన ఎలక్ట్రాన్ మీడియా



లక్షెటిపేట జూన్ 01(మనం న్యూస్): మున్సిపాలిటీలోని స్థానిక విశ్రాంతి భవనంలో లక్సెట్టిపేట్ సర్కల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చింత అభినయ్ మరియు వారి తోటి మీడియా మిత్రులు సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఆ తరువాత అధ్యక్షులు చింతా అభినయ్ మాట్లాడుతూ మునీర్ మరణ వార్త చాలా విషాద కరం అని, ఒక సింగరేణి ఉద్యోగిగా ఉంటూ జర్నలిస్టుగా చేస్తానంటే సింగరేణి సంస్థ ఒప్పుకోలేదు అన్నారు. అయితే కలం పడితే కానీ నిజాన్ని చెప్పలేమని సింగరేణి ఉద్యోగాన్ని సైతం లెక్కచేయకుండా వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని జర్నలిస్టుగా వారి ప్రయాణాన్ని ప్రారంభించారన్నారు. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తెలంగాణ ఉద్యమానికి సింగరేణి ప్రాంతంలో మునీర్ తన వంతు క్రియాశీలమైన పాత్ర పోషించారన్నారు. అంతే కాకుండా సకలజనుల సమ్మె లో భాగంగా కార్మికులందరి ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఆయనది అన్నారు. సింగరేణి ప్రాంతంలో మంచిర్యాల జిల్లా ఉద్యమంలో ముందు ఉంచినటువంటి వ్యక్తి మునీర్ భాయ్ అని వారు తెలిపారు. అలాంటి వారి మరణం మన అందరికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమం వారితోపాటు సీనియర్ జర్నలిస్ట్ వై శ్రీనివాస్, గడ్డం వినీత్ ఎర్రం తిరుపతి, మెట్టు మనోజ్, రాజేష్, వినీత్, అనిల్, మహేందర్, సోక్రటీస్, బుర్ర శ్రీనివాస్, పేరం రమేష్, అప్పని ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అరెస్ట్.. అప్రజాస్వామికం

హైదరాబాద్, మనం ప్రతినిధి : సోషల్ మీడియా యాక్టివిస్ట్ గౌతమ్ ను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని, ప్రజాపాలన అంటే ఇదేనా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణలో సోషల్ మీడియా యాక్టివిస్ట్, 'తెలుగు స్క్రైబ్' అడ్మిన్ గౌతమ్ అరెస్టు వ్యవహారం రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ అరెస్టుపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో స్పందించారు. 'ప్రభుత్వ అక్రమాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడాన్ని ప్రశ్నిస్తే ఇలా టార్గెట్ చేసి కేసులు పెడతారా?' అని నిలదీశారు.

## రైతులకు తప్పని తిప్పలు

- రేవంత్ సర్కార్‌తో కష్టాలు
- కొనుగోలు కేంద్రాలున్నధక్కని మద్దతు ధర
- 3 నెలలవుతున్న రోడ్లపైనే ధాన్యపు రాశులు
- అకాల వర్షాలకు తడిసి మొలకెత్తుతున్న ధాన్యం
- క్వింటాలుకు 500 బోనస్ వెంటనే చెల్లించాలి
- కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, మనం ప్రతినిధి : కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 3 నెలలు కావస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో వడ్లు కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఒక కార్యక్రమంలో పాల్గొని వస్తుండగా రోడ్లపై వర్షాలకు తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని, కొనుగోలుచేయని వడ్ల కుప్పలను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. 15 రోజుల నుండి ఎదురు చూస్తున్న ఇంకా మా వడ్లు ఈ ప్రభుత్వం కొనుగోలు చేయటం లేదు, చివరికి అకాల వర్షాలు పడి ధాన్యం తడిసిపోయి మొలకలు వచ్చాయని రైతులు గోడు వెళ్లబోసుకుంటున్నారు అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ సకాలంలో వడ్లు కొనుగోలు చేయక ఆలస్యం చేయటం వల్ల ఎక్కడికక్కడ కల్లాలపై,రోడ్లపై వడ్లు అలాగే ఉండటంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు రావటంతో పూర్తిగా పనికి రాకుండా పోయిందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనక,అటు ప్రవేట్ వారు తీసుకోక పోయేసరికి కిలో నాలుగైదు రూపాయలకు రైతులు అమ్మేసుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు.

రైతుల కష్టాలు వర్ణనాతీతం ,దీనంతటికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం అని ఎమ్మెల్యే విమర్శించారు.రేవంత్ రెడ్డి కి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు.అందాల పోటీల కోసం 8 సార్లు అధికారులతో సమీక్ష చేసిన రేవంత్ రెడ్డికి పంటల కొనుగోలుపై సమీక్ష చేసే సమయం లేదా అని ప్రశ్నించారు.

**తడిసిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..**

గత నెల రోజులుగా బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పంటలను కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారులపై, మిల్లర్ల పై ఎలాంటి నియంత్రణ లేదు అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేసి ఉంటే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదు అని,కేవలం రేవంత్ రెడ్డి కి రైతులపై ఉన్న అశ్రద్ధ వలన కాంగ్రెస్ ప్రభుత్వము వడ్ల కొనుగోలు అలస్యం చేయడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి పోయిందని కావున తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలి అని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు



లక్షెట్టిపేట, జూన్ 1(మనం న్యూస్) : లక్షెట్టిపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లబ్ధిదారులకు ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులను విడతల వారిగ ఎంపికచేసి మంజూరు చేస్తున్నామని. ప్రతీ ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే భాద్యత నాది అన్నారు. ఎవరూ కూడ అదైర్యపడకండి అని అన్నారు. రెండవ పంటకు రైతులు ఎవరూ కూడా వరిపంట వేయకూడదు ప్రత్యామ్నాయ పంటలు వేసి అధిక లాభాలు పొందాలని సూచించారు, కార్యకర్తలు అంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అసలైన లబ్ధిదారులకు చేరేలా కషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కూమర్, పూర్ణచేందర్ రావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు బొప్పు సుమన్, వెంకటే స్వామి గౌడ్, తోట రమేష్, బుద్దె దేవా, అమీర్, గోపతి రమేష్, శ్రీధర్, నవాబ్ మండల నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సీఎం రేవంత్‌కు లేఖ

**మరో లేఖ విడుదల చేసిన కవిత..**

హైదరాబాద్, మనం ప్రతినిధిః తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఆమె తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖ సంచలనంగా మారిన తరుణంలో ఈసారి ఆమె సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఆ లేఖలో.. జీహెచ్ఎంసీలో మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని ఆమె లేఖలో పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిసు ్నారని ఆరోపించారు. ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని కవిత ఆరోపించారు. ఆ సంస్థకు హైదరాబాద్లో రెండు షోరూములు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఆ షోరూంల నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్ణాటక షోరూంల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు జీహెచ్ఎంసీలోని 150 వార్డులకు వేర్వేరుగా టెండర్లు పిలిచేవారని గుర్తుచేశారు. ఇప్పుడు తొమ్మిది జోన్ల వారీగా మాత్రమే టెండర్లు పిలవడంతో తెలంగాణ కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా అధికారులు పేర్కొన్న స్పెసిఫికేషన్స్ కూడిన వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని ఎమ్మెల్సీ కవిత వివరించారు. గతంలో ఇందుకు వినియోగించిన వాహనాల్లో రెండు నుంచి మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే వారని స్పష్టం చేశారు.

మనం ముద్ర
MUDRA
సోమవారం 2 జూన్ 2025





**త**న భాష, తన స్వభావం అన్నీ సర్వశ్రేష్ఠమైనవని చెప్పడం ఆధిపత్య భావజాలంలోని ప్రాథమిక లక్షణం. ఆ లక్షణమే దశాబ్దాల తరబడి తెలంగాణ ప్రజల పట్ల పెనుశాపమైంది. కానీ మొక్కవోని దీక్షతో, మడమతిప్పని సంకల్పబలంతో ఎందరెందరో మేధావులు, యోధులు, వీరులు, త్యాగధనులు, విద్యార్థులు, కళాకారులు అనుక్షణం పోరాటాన్నే శ్వాసించి, ప్రాణాలొడ్డి లక్ష్యాన్ని సాధించారు. తుదకు తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం 2 జూన్ 2014న 'ప్రత్యేక తెలంగాణ'గా అవతరించింది. ఇవాళ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం. ఇది తెలంగాణ ఇంటింటి సంబురం! ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, తెలంగాణ మిత్రులకు, తెలంగాణ శ్రేయోభిలాషులకు, యావత్తు తెలంగాణకు 'మనం-ముద్ర' మనఃపూర్వక శుభాకాంక్షలు.

- ఎడిటర్







# జయ జయహే పోరు తెలంగాణం

## ప్రజాస్వామిక ఉద్యమాల విజయానికి గీటురాయి 'ప్రత్యేక తెలంగాణ' రాష్ట్ర సాధన పోరాటం

**తె**లంగాణ ఆవిర్భావం ఆర్థిక నిర్లక్ష్యం, సాంస్కృతిక అణచివేత, రాజకీయ దోపిడీలకు వ్యతిరేకంగా దశాబ్దాల పాటు సాగిన పోరాటఫలితం. ఇది భారత ఫెడరల్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది, నిరంతర ప్రజాస్వామిక ఉద్యమాలు దేశ భౌగోళిక చిత్రాన్ని పునర్నిర్మించగలవని ఈ ఉద్యమం నిరూపించింది. నీటిపారుదల, సంక్షేమం, పరిశ్రమలపై దృష్టి సారించిన నేటి తెలంగాణ, హైదరాబాద్‌ను 'గ్లోబల్ ఐటీ హబ్'గా మార్చి, సమాన అభివృద్ధి, ప్రాంతీయ గుర్తింపు వంటి సవాళ్లను పరిష్కరిస్తూ అభివృద్ధి పథాన అడుగులు వేస్తోంది. ఇవాళ్టి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమ చరిత్రను మరొక్కసారి గుర్తు చేసుకుందాం.



**సు**దీర్ఘ పోరాట ఫలితంగా 2014 జూన్ 2న భారతదేశ 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. ఈ పోరాటం చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అసమానతల మూలాల్లోంచి రూపుదిద్దుకుంది. స్వయం పాలన, సమాన అభివృద్ధి అవకాశాలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు. ఈ ఆకాంక్షలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి దారితీశాయి.

### నేపథ్యం

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడంలో కీలకమైనది పెద్దమనుషుల ఒప్పందం. 1956, ఫిబ్రవరి 20 న కుదిరిన ఈ ఒప్పందంలో తెలంగాణ అభివృద్ధికి, తెలంగాణ సమానత్వ పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు ఉన్నాయి. ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ మంత్రులు, రెండు ప్రాంతాల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. ఈ ఒప్పందాన్ననుసరించి 1956, నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ఒప్పందం అమలు విషయమై కొద్దికాలంలోనే తెలంగాణా ప్రజల్లో అసంతృప్తి కలిగింది. ఒప్పందాన్ననుసరించి ఉప ముఖ్యమంత్రి పదవిని తెలంగాణా వాసికి ఇవ్వలేదు, అసలు ఆ పదవినే సృష్టించలేదు. అయితే 1959లో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి కాగానే ఉప ముఖ్యమంత్రిగా తెలంగాణా ప్రాంతానికి చెందిన కొండా వెంకట రంగారెడ్డి (కె.వి.రంగారెడ్డి)ని నియమించారు. అయితే మళ్ళీ 1962 నుండి 1969 వరకు ఉపముఖ్యమంత్రి పదవి లేదు. మళ్ళీ 1969లో తెలంగాణా ప్రాంతానికి చెందిన జె.వి.నర్సింగరావును ఉపముఖ్యమంత్రిగా నియమించారు. ఈ విధంగా రాజకీయ పదవుల విషయంలో తమకు అన్యాయం జరిగిందని తెలంగాణా వారు భావించారు.



### మలిదశ....

కాగా 1948లో పోలీస్ యాక్షన్ తర్వాత 1952లో సాధారణ ఎన్నిక జరిగి ప్రభుత్వం ఏర్పడే వరకు హైదరాబాద్ రాష్ట్ర పాలనా యంత్రాంగం మిలిటరీ, సివిల్ అధికారుల పాలనలో ఉండటం వల్ల ఆంధ్ర ప్రాంతం నుంచి వలసలు నిరాటకంగా కొనసాగాయి. అదివరకే ఆంధ్ర ప్రాంతంలో బ్రిటీష్ వారి క్రింద శిక్షణ పొంది అనుభవం ఉన్న ఆ అధికారులను తెలంగాణకు రప్పించుకున్నారు. అప్పటికే హైదరాబాద్ రాష్ట్రంలో అమల్లో ఉన్నా, ముల్కీ నిబంధనలను కాదని వలసవాదులకు ఉద్యోగాలు ఇచ్చారు. 1956లో ఆంధ్రరాష్ట్రం హైదరాబాద్ రాష్ట్రంలో విలీనమైన తర్వాత వలసలు మరింత పెరిగాయి. స్థానికులకు కేటాయించిన ఉద్యోగాలు స్థానికేతరుల పరమవుతూ వచ్చాయి. పెద్దమనుషుల ఒప్పందాన్ని గాలికొదిలేయడంతో 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నిప్పు రాజుకుంది. ఖమ్మం జిల్లా పాల్వంచ లోని థర్మల్ స్టేషన్లో పనిచేసే ఉద్యోగుల్లో మెజార్టీ ఉద్యోగులు ఆంధ్ర ప్రాంతం వారు కావడంతో 1969, జనవరి 5న తెలంగాణ ఉద్యోగులు నిరసనకు దిగారు. అప్పటి ఉద్యమ ప్రారంభానికి పాల్వంచనే పాదు వేసింది, జనవరి 10 నుంచి నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించారు. తెలంగాణ రక్షణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దినసరి వేతన కార్మిక నాయకుడు కృష్ణ నిరాహార దీక్షకు దిగాడు. దీంతో ఉద్యమం జిల్లా కేంద్రం ఖమ్మం పట్టణానికి పాకింది. జనవరి 9న పట్టణంలో బి.ఎ. స్టూడెంట్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ నాయకుడైన రవీంద్రనాథ్ గాంధీచౌక్ దగ్గర నిరవధిక దీక్ష ప్రారంభించాడు. అతనితో పాటు ఖమ్మం మున్సిపాల్టీ ఉపాధ్యక్షుడు, కవి అయిన శ్రీ కవిరాజమూర్తి కూడా నిరాహారదీక్షలో పాల్గొన్నారు. తెలంగాణ రక్షణ సమితి పేరుతో సంస్థను స్థాపించి తెలంగాణ అభివృద్ధి కోసం వంద కోట్లు ఖర్చు చేయాలని, పోచంపాడు ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణకు ప్రాముఖ్యత ఇవ్వాలని, తెలంగాణేతర ఉద్యోగుల్ని వెనక్కి పంపి ఆ స్థానాల్లో తెలంగాణ నిరుద్యోగులను నింపాలని తీర్మానాలు చేశారు. ఆ మరునాడు అంటే జనవరి 10న ఉద్యమం నిజామాబాద్‌కు పాకింది. ఉద్యమంలోకి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు చేరారు. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 13న 'తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి' ఏర్పడింది. ఆ రోజు మొట్టమొదటిసారిగా ప్రత్యేక తెలంగాణ సాధనను తమ లక్ష్యంగా విద్యార్థులు ప్రకటించుకున్నారు. విద్యార్థుల కార్యాచరణ సమితి మెడికల్ విద్యార్థి మల్లిఖార్జున్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది. విద్యార్థులు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం కావాని మల్లిఖార్జున్ పిలుపునిచ్చారు. జనవరి 13న నగర ప్రముఖులందరు ఒక సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పరిరక్షణ కమిటీని స్థాపించారు. విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. జనవరి 20న శంషాబాద్‌లో పాఠశాల విద్యార్థుపై తొలిసారిగా కాల్పులు జరిపారు.



ఉద్యమ ఉధృతిని గమనించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తేల్చాలని జస్టిస్ భార్గవ అధ్యక్షతన ఒక కమిటీని వేసింది. తెలంగాణ రక్షణను అమలు చేయడానికి ప్రభుత్వం జనవరి 22న జి.వో జారీ చేసింది. ఫిబ్రవరి 28లోగా నాన్ ముల్కీ ఉద్యోగులను వాపస్ పంపిస్తామని, జి.వోను నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్య తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. జనవరి 24న సదాశివపేటలో కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 14 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో 17 ఏళ్ల శంకర్ మరుసటి రోజు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శంకర్. కాల్పులకు నిరసనగా కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశారు. జూన్ 4న తెంగాణలో పరిస్థితి తీవ్రతను తెలుసుకున్న ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హైదరాబాద్ నగరానికి వచ్చి విద్యార్థి నాయకులు, తెలంగాణ ప్రజా సమితి నాయకులతో చర్చలు జరిపారు. దాదాపు ఏడాది పాటు తెలంగాణ ఉద్యమం యుద్ధభూమిని తలపించింది. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగాయి. మొత్తం 95 సార్లు కాల్పులు జరిగాయి. హైదరాబాద్, వరంగల్ నగరాల్లో కర్ఫ్యూ విధించారు. ఉద్యమంలో 369 మంది చనిపోగా, ప్రభుత్వ లెక్కలు మాత్రం 57 మంది చనిపోయినట్టుగా చెప్పాయి. తెలంగాణ ప్రజా సమితి నేతతో కేంద్రం చర్చలు జరిపింది. సెప్టెంబరులో మర్రి చెన్నారెడ్డి ఢిల్లీలో చర్చలు జరిపి వచ్చిన తర్వాత విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని చెన్నారెడ్డి, విద్యార్థి నాయకుడు మల్లికార్జున్ గౌడ్ ఒక ప్రకటన చేశారు. చదువులు కొనసాగిస్తూనే ఉద్యమంలో పాల్గొనాని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా ఉద్యోగులను, విద్యార్థులను ఉద్యమం నుంచి పక్కకు తప్పించారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం 2001 ఏప్రిల్ 27 న అధికారికంగా తెలంగాణా రాష్ట్ర సమితిని ఏర్పాటు చెయ్యడంతో ప్రారంభమయింది.

**ఏప్రిల్ 27:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి, కె చంద్రశేఖర రావు తన పదవికి, శాసనసభా సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర స్థాపనకై ఉద్యమించారు. ఇందుకు గాను 'తెలంగాణా రాష్ట్ర సమితి' పేరిట ఒక రాజకీయ పార్టీని ప్రారంభించారు. శాసనసభకు పూర్వపు సభాపతి - జి నారాయణ రావు కూడా ఆయనతో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మే 17 న కరీంనగర్‌లో నిర్వహించే తెలంగాణా సింహగర్జన ద్వారా తమ బలప్రదర్శన చేస్తామని ఆయన ప్రకటించారు.



ఎ.రవీంద్రనాథ్

**మే 2:** తెలంగాణా రాష్ట్రం కొరకు జరిపే ఉద్యమం శాస్త్రీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జరుగుతుందని, ఇతర ప్రాంతాల ప్రజలు భయపడనవసరం లేదని చంద్రశేఖర రావు చెప్పారు.

### తీవ్ర రూపం దాల్చిన ఉద్యమం

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోరుతూ గత 50 సంవత్సరాల నుండి పలు ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి, కానీ 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడిన తర్వాత ఇవి తీవ్ర రూపం దాల్చాయి. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 2009, నవంబరు 29న 'దీక్షా దివస్' పేరుతో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిరాహారదీక్ష కీలక ఘట్టం అయితే, స్వరాష్ట్రం కోసం 2009 డిసెంబరు 3వ తేదీన ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి. ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణసమితి ఆధ్వర్యంలో వివిధ ఉద్యమాలను రూపొందించారు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చి వీటిలో చెప్పుకోదగినవి. ఈ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వం 2009 డిసెంబరు 9 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రారంభమైందని అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై సీమాంధ్ర ప్రాంతంలో నిరసనలు మిన్నంటి సమైక్యాంధ్ర ఉద్యమం ఏర్పాటుకు పరిస్థితులు దారితీసాయి.

### సకలజనుల సమ్మె

సమ్మెకు ఒక రోజుముందు, 2011 సెప్టెంబరు 12 న టి ఆర్ ఎస్ ప్రజా సదస్సు కరీంనగర్ లో నిర్వహించింది. దీనిలో టిజెఎస్ నాయకులు, బిజెపి, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 2011 సెప్టెంబరు 13 నుండి ప్రారంభమై 42 రోజులపాటు జరిగిన ఈ సకలజనుల సమ్మెలో తెలంగాణాలోని ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, సింగరేణి కార్మికులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు, విద్యుత్ సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు. దీని ప్రభావం వలన తెలంగాణ ప్రాంతంలోని అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. దీనిలో భాగంగా రైళ్ల నిలిపివేత చేపట్టబడింది. విద్యుత్ ఉద్పాదన తగ్గింది. ఢిల్లీలో ప్రధానమంత్రితో సంప్రదింపులు జరిగినవి. 2011 అక్టోబరు 16 న రవాణా సంస్థ ఉద్యోగులు సమ్మె నుండి వైదొలగగా తదుపరి ఇతర సంఘాలు కూడా సమ్మె విరమించాయి. ప్రొఫెసర్ కోదండరాం ఈ సమ్మె ఫలితంగా కేంద్రం ఆలోచన మార్చగలిగిందని ఉద్యమం వేరేవిధంగా కొనసాగుతుందని ప్రకటించారు.

## భిన్నధ్రువాలు

**ద**శాబ్దాల నిరసనలు, ఆందోళనల తరువాత, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించాలని నిర్ణయించింది, 2 జూన్ 2014న కేంద్ర మంత్రివర్గం ఏకపక్షంగా తెలంగాణ ఏర్పాటు బిల్లును ఆమోదించింది. దశాబ్దాల త్యాగాలకు, ఎదురు చూపులకు స్వరాష్ట్రం సాకారమయ్యింది. సబ్బండ వర్ణాలు, వర్గాలతో సకల తెలంగాణ పులకించి పోయింది. ఉద్యమానికి నేతృత్వం వహించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముఖ్యమంత్రి అయ్యారు. నిధులు, నియామకాలు, నీళ్లు అన్ని మనవే అనుకున్న ప్రజలు





దాదాపు పది సంవత్సరాలు సమైక్యాంధ్రలో ఎదురుచూసినట్లుగానే ఎదురు చూశారు. తెలంగాణలో ఏ వర్గమూ సంతోషంతో లేదు. సకల జనుల సమ్మెలో పాల్గొన్న ప్రజాసంఘాలు అన్నీ ఒక్కొక్కటిగా దూరమయ్యాయి. ప్రభుత్వంలో పట్టింపులేని తనం పెరిగిపోయింది. 'బంగారు తెలంగాణ' అని ఆశలు చూపిన కేసీఆర్ హామీలు నెరవేర్చడంలో ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించ లేకపోయారు. సమైక్యాంధ్రకు మద్దతు తెలిపిన నాయకులకు అగ్రతాంబూలం ఇవ్వడం, ఉద్యమాన్ని అక్కున చేర్చుకున్న వారిని, ఉద్యమమే జీవితంగా నడిచిన వారిని పెట్టి నిజాంను సైతం ఔరా అనిపించారు. ఫలితంగా ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకత రావడం మొదలయ్యింది. నిరసన వ్యక్తం అవుతున్న పట్టించుకోక పోవడంతో గత ఎన్నికలలో పరాభవం తప్పలేదు. ఎన్ని తాయిలాలు ప్రకటించినా ప్రజలు విశ్వసించలేదు. ముఖ్యంగా నిరుద్యోగులు, విద్యార్థుల నుంచి వ్యతిరేకత రావడంతో కేసీఆర్ తప్పుకోక తప్పనిసరి అయ్యింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్ఠానం రేవంతరెడ్డికి పగ్గాలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసింది. తెలంగాణను కాంగ్రెస్సే ఇచ్చిందని ప్రజలకు తెలిసేట్టుగా పథకం వేసుకొని ఆ దిశగా అడుగులు వేశారు. కేసీఆర్ యావత్ కుటుంబాన్ని ఢిల్లీకి తీసుకొనిపోయి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధికి తెలంగాణ ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పారన్న విషయాన్ని ప్రజలు విశ్వసించే విధంగా తెలియపర్చారు. ఎన్నికల హామీలలో భాగంగా ఆరు పథకాలను నెరవేరుస్తామని చెప్పి ఆచరణకు పూనుకున్నారు. ఒకప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను దివాళ తీయించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని ప్రజలకు చెప్పారు. ప్రజలు అర్థం చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల కోసం పని చేస్తున్నట్టుగా ప్రజల మధ్యనే ఉంటున్నట్టుగా నిరూపించుకున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడపడానికి ఉన్న ప్రతి అవకాశాన్ని ప్రజల కోసం అందిపుచ్చుకొని ముందుకు సాగుతున్నారు. ఈ మధ్యనే నిధులు, పెట్టుబడులు రాబట్టడం కోసం జపాన్ తదితర దేశాలను చుట్టిముట్టి వచ్చారు. ఎనిమిది రోజుల జపాన్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం రూ.12062 కోట్ల పెట్టుబడులను సాధించడంలో విజయవంతమైంది. రేవంత్‌రెడ్డి పాలన చూసి అన్ని వర్గాల తెలంగాణ ప్రజలు తమ బతుకుల్లో మార్పు వస్తుందని విశ్వసిస్తున్నారు.

## సారథులుగా విద్యార్థులు

**తె**లంగాణ ఉద్యమంలో భాగంగా 1969 నుంచి 2014 వరకు జరిగిన ఎన్నో చారిత్రక పోరాటాలకు ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదని మొదట గొంతెత్తింది ఉస్మానియా విద్యార్థులే. సమైక్య పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఉస్మానియా విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలంటూ 1969 జనవరి 9న పాల్వంచలో అన్నాబత్తుల రవీంద్రనాథ్ చేపట్టిన ఉద్యమానికి స్టూడెంట్లు అండగా నిలిచారు. విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు, నిరసనలకు దిగారు. కాళోజీ ఆశీస్సులతో 1969 జనవరిలో ఉస్మానియా విద్యార్థులు తొలి దశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారు. పల్లెపల్లెకు తెలంగాణ భావజాలాన్ని తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల పోరాటానికి ఉద్యోగులు సైతం మద్దతు తెలపడంతో ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. విద్యార్థుల ఉద్యమాన్ని ఎలాగైనా అణచివేయాలని అనుకున్న ఆనాటి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై కాల్పులు జరిపింది. దీంతో 369 మంది విద్యార్థులు అమరులయ్యారు.

### మలిదశలోనూ విద్యార్థులే...

1969లో తొలిదశ ఉద్యమాన్ని ఆనాటి సర్కార్ అణచివేసినప్పటికీ, ఉస్మానియా విద్యార్థులు పోరుబాటను వీడలేదు. స్వరాష్ట్రం కోసం పోరాడుతూనే వచ్చారు. ఈ క్రమంలో 2001లో కేసీఆర్ తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మొదలుపెట్టాక ఉస్మానియా విద్యార్థులు ముందుండి కొట్లాడారు. 2001 ఏప్రిల్ 7న హైదరాబాద్ లోని జలదృశ్యం కేంద్రంగా తెలంగాణవాదుల సమక్షంలో టీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారు. నాడు కేసీఆర్‌కు ఉస్మానియా విద్యార్థులు మద్దతుగా నిలిచి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. 2009 నవంబర్ 9న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు విద్యార్థి లోకమంతా అండగా నిలిచింది. ఈ క్రమంలో ఉద్యమం కోసం విద్యార్థులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. 2009 నవంబర్ 18న అన్ని విద్యార్థి సంఘాల నాయకులు కలిసి స్టూడెంట్ జేఏసీని ఏర్పాటు చేశారు. అదే నెల 21న ఆరట్స్ కాలేజీ నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ చేపట్టారు. నిరాహార దీక్ష విరమించాలని కేసీఆర్‌ను ఆనాడు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్పత్రికి తరలించగా ఆయన అక్కడే దీక్ష కొనసాగించారు. కేసీఆర్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తున్నదని డాక్టర్లు ప్రకటించారు. దీంతో ఉవ్వెత్తున ఎగిసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాన్ని ఉధృతం చేశారు. రోడ్ల పైకి వచ్చి గర్జించారు. ఆందోళనలు, నిరసనలు, ర్యాలీలతో హైదరాబాద్ నగరాన్ని అగ్నిగుండంలా మార్చారు. చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చి సబ్బండ వర్గాలను ఉద్యమంలో భాగస్వాములను చేశారు. దీంతో ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని 2009 డిసెంబర్ 9న ప్రకటించింది.

### విద్యార్థుల త్యాగ ఫలితమే తెలంగాణ..

తెలంగాణ ఏర్పాటు చేస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఆంధ్రా నాయకులు సమైక్యాంధ్ర ఉద్యమానికి తెరలేపారు. దీంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకుంది. ఈ క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు నిప్పుకణికలై మండారు. 2010 జనవరి 3న లక్షలాది మందితో 'విద్యార్థి మహా గర్జన' నిర్వహించారు. జేఏసీతో కలిసి సాగరహారం, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె లాంటి ఎన్నో పోరాటాల్లో కీలక పాత్ర పోషించారు. ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ గోసను అర్థం చేసుకున్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తామని 2013 జులై 30న ప్రకటించింది. 2014 ఫిబ్రవరి 21న రాజ్యసభ తెలంగాణ బిల్లును ఆమోదించింది. 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ కోసం మొదటి నుంచి బరిగీసి కొట్లాడిన ఉస్మానియా చివరకు అనుకున్నది సాధించింది.

### తొలి అమరుడు

1969 జనవరి 20న ఉద్యమంలో భాగంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై సదాశివపేటలో పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో 14 మందికి గాయాలయ్యాయి. అందులో శంకర్ అనే విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందాడు. శంకరే తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు. మలిదశ పోరాటంలో ఢిల్లీలో వసంత్ అనే వ్యక్తి తొలిసారిగా తెలంగాణ సాధన కోసం నిరాహారదీక్షకు పూనుకున్నాడు.

తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారిలో కొందరు: కానిస్టేబుల్ కిష్టయ్య, కాసోజు శ్రీకాంతచారి, సిరిపురం యాదయ్య, మీగడ సాయికుమార్, యాదవ్‌ఇశాంత్, రెడ్డివేణుగోపాల్ రెడ్డి.

- టి.వి.ఆర్.కృష్ణ, అసోసియేట్ ఎడిటర్

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.